


# ప్రముఖాంధ్ర

ప్రపంచ తెలుగుల మానస పత్రిక

మే 2014

సంపుటి : 20 **232** సంచిక : 5




## ఏ(వి తల్లీ! ఎపుడు కురిసే హిమసమూహములు?
## ఇపుడు చరిచే గ్రీష్మ తాపములనెవరు భరించగలరమ్మా !

**మత, కుల, వర్గ రహితమైన హిందూ ధర్మం ఎక్కడ ఉంటే అక్కడ జనులకు సుఖైక జీవనం ఉంటుంది! భారతీయత భవ్యజీవహిత! భారత భారతి ప్రసాదిత దివ్య జీవనం నెఱపే అర్హతను భగవంతుడే ప్రసాదించుగాక!!**

భగవంతుడు ఏ ఒక్కరివాడెలా కాడని అందరూ ఎలా తలపోస్తున్నారో, అలాగే భారతీయ ధర్మపరంగా జీవించే జీవనం జనులందరిదని భావించాలి! అందరూ భారతీయులమనుకున్ననాడు సమ, సఖ్యసత్యభావము లేర్పడుతాయ్! అందరూ సములనుకున్నపుడు జనులందు హెచ్చుతగ్గులుండవు ఒకరి సహకారంతో మరొకరు జీవించే పరస్పరాన్యోన్యత హిందూధర్మంలోనే లభిస్తుంది. అదే వృతిశాఖల వర్ణ ఉత్పన్నత. పుట్టుకనుంచీ పెళ్లీ, మరణము వఱకూ అందరికీ అందరు అవసరమయ్యే సమాజాన్ని ఈ గడ్డపైననే ఘట్టిగా తోడుకున్న పెరుగయింది. ఆ 'పెరుగు'దల విచ్ఛిన్నం కావడం వల్లనే సమాజం విచ్ఛిన్నమవుతూవస్తున్నది.

**మానం హిత్వాప్రియోభవతి క్రోధం హిత్వా నశోచతి**
**కామం హిత్వార్థాన్ భవతి లోభం హిత్వా సుఖీ భవతి!**

–మనిషిలో అహం, అహంకారం ఉన్నంతకాలమూ ప్రపంచం సత్యప్రపంచం మనిపించుకోదు! మనిషిలో క్రోధం ఉన్నంతవరకూ, ఆ మనిషిని శోకం వెంటాడుతూనే ఉంటుంది. వాడిపతనం కూడా వెంట పడుతూ ఉంటుంది. మనిషిని అలవిమాలిన కోరికలు సంతోషానికి దూరం చేస్తాయి. సంతోషం ఉండదు సరికదా; దుఃఖమే అతణ్ణి కృంగదీస్తుంది. ఇక లోభము – లోభత్వం కలవానిని క్షోభ పీడిస్తూంటుంది. ఇది పై చెప్పబడిన మూడింటి కన్నా ప్రమాదకరమైనది.

అందుకే భారతదేశంలో తరతరాలుగా దానమూ, ధర్మమూ, త్యాగములు నిత్యకృత్యాలుగా వరలాయి. రాక్షసరాజులైన బలి, శిబి చక్రవర్తులు సహితమూ, తమ్ముతాము సమర్పించుకొనే దానగుణపరులుగా త్యాగులుగా, ధర్మమూర్తులుగా కొనియాడబడ్డారు.

భారతధరణి యొక్క ప్రభావం ధర్మము. ఈ ధర్మమును అనేక తరములుగా ఆచరిస్తూ, మట్టిలోని అనువణుకణముల్లో నిక్షిప్తం చేయడంతో భరతభూమి, ధర్మాచరణభూమిగా, కర్మభూమిగా, పుణ్యభూమిగా వర్థిల్లుతూ వచ్చింది. నూటికి 99 పాళ్ళు అధర్మ శాంతతో కల్లోల భారతమైనప్పటికినీ, ఆ ఒక్క శాతమూ నూరుశాతముల ధర్మసిద్ధిని పొందకలుగుతున్నది.

**"యదాయదాహి ధర్మస్య గ్లానిర్భవతి భారతా!**
**అభ్యుత్థాన ధర్మస్య తదాత్మానం సృజామ్యహమ్।"** అన్నాడు భగవానుడు.

–అంటూ ఆయన 'భారతా' అనే అర్జునుణ్ణి సంబోధించాడు. భారతా! ధర్మమునకు హానికలిగి, అధర్మము పెచ్చుపెరిగినపుడు నన్ను నేను సృజించుకుని సాకార రూపంలో అవతరిస్తాను అన్నాడు.

**"పరిత్రాణాయ సాధూనాం, వినాశాయ చ దుష్కృతామ్!**
**ధర్మ సంస్థాపనార్థాయ సంభవామి యుగే యుగే"–**

కామ, క్రోధ, లోభ మద, మాత్సర్యాలు లేని వారిని రక్షించుట కొఱకు, ధర్మమును సుస్థిరమొనర్చుటకు నేను ప్రతీయుగమునందు అవతరిస్తానని చెప్పారు.

అంటే ఈ భరతఖండము ఎప్పుడు సృష్టింపబడిందో ఎవరికీ ఎరుకలేదు.

'అణోరణీయాన్ మహతో మహీయాన్' అణువణువుగా విస్తరించిన యీ ప్రకృతి–పుడమి యెప్పుడు పుట్టిందో చెప్పలేము. శాస్త్రజ్ఞులు 450 కోట్ల సంవత్సరాలకు పూర్వం ఈ భూమి పుట్టినదై ఉండవచ్చునంటారు. కొన్ని లక్షల సంవత్సరాల క్రితం ప్రాణి కోటి పుట్టిన దంటున్నారు. ఈ జీవకోటిలో కొన్ని లక్షలు (83 లక్షలకు మించి) ప్రాణి కోటి ఉందంటున్నారు. అంధకార బంధురంగా ఉన్న ఈ ధరణి సూర్యచంద్రగ్రహాల కారణంగా వెల్తురు, వేడిమి, నీడ, చల్లదనం పుట్టినదంటున్నారు.

మనుజునితో చెలిమిపుట్టి, కలిమి కలిగి ఉన్న కారణంగానే సస్యశ్యామల కోమల సిరులను కలిగి ఉన్నది. స్వర్ణ, సువర్ణ, రత్న, రజిత, రాగి, ఇనుప, అభ్రకపు బొగ్గు ఖనిజముల కారణంగా 'రత్నగర్భ'యైనది. అనేకానేక జీవనదుల కారణంగా పచ్చని కంబళీకప్పుకున్న, సుజన, సుఫల ఆహార ఫలధాత్రియైనది. తెల్లవారలు, తుష్కరులు దోచుకున్న సిరులు దోచుకోగా, యీ దోర, పసిడి సీమగర్భం నుంచీ సుపుత్రోదయంలా స్వర్ణ, రత్న, రజిత, లోహరాశులను ధరణి ఉత్పన్నం చేస్తూనే ఉన్నది. అహంకార, అపకార, అనాచార అవినీతిపరులు పెచ్చుపెరుగుతున్నప్పటికినీ, ఈ భరత స్వర్ణగర్భ, వారికి సంపాదనను గ్రహించి కనికరిస్తూ వున్న 'క్షమాచరిత్ర గల ధరిత్రి.

ఇటీవల ఒక్క దశాబ్దంలోనే దేశ నైసర్గికత ఛిన్నాభిన్నమైపోయింది. అందినంత వరకూ దోచుకుని తినే నాయకులెల్లెడెలా బయల్దేరారు. ప్రతిపక్షాలు చీల్చబడ్డాయి. అమాత్యులూ, ప్రధానామాత్యుడూ, ప్రతిపక్షనాయకులూ నామమాత్రులయ్యారు. కలహప్రియులయ్యారు. భారతమాతను నిలువుగా చీల్చేసారు తెలుగుతల్లిని రెండుగా విడగొట్టారు. నరుడికి నరుడే పరుడయ్యాడు, కూడుగూడు లేనివాడయ్యాడు.


చేతబడి చేసినట్టు ఒంగి లొంగి క్రుంగి కృశించే నాయకగణం బయల్దేరింది. 560 సంస్థానము లను ఒకటిగా చేసి సమైక్య భారత నిర్మాణమును చేసిన వల్లభాయ్ పటేల్ నిర్యాణాన్తరమే, భాషా రాష్ట్రములంటూ అఖండ భారతదేశాన్ని ఖండఖండము లుగా విడగొట్టి, వైషమ్యాలను సృష్టించారు.

భారత, పాక్ విభజననే అంగీకరించని పటేల్ సర్దార్ బ్రతికుంటే భాషా రాష్ట్రాల విభజన జరిగేదికాదు. భాషా రాష్ట్రంగా ఏర్పడిన తొలి రాష్ట్రమైన ఆంధ్ర రాష్ట్రంలో మాతృ భాష ఆవిరైపోయింది. ప్రత్యేక భాషా రాష్ట్రంగా ఏర్పాటు చేసుకుని మాతృభాషను ఖూనీ చేసాం. ప్రత్యేక భాషా రాష్ట్రంగా ఏర్పడిన ప్రయోజనం ఏమిటి? సిరిసంపదలను కూర్చుకున్నామా– అంటే నిల్లు! మధ్యతరగతి వారు మిథ్యాజీవితం గడుపుతున్నారు. బడుగు ప్రజలకు కూడు, గూడు లేకుండా పోయింది. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడినప్పటికినీ రాష్ట్ర అమాత్యులకు అధికారం లేదు. అధికారమంతా ఢిల్లీ హస్తగతమే! పోపుడబ్బాలో పోపు సామానులన్నీ వారినడిగే తెచ్చుకోవాలి! దేనికీ రాష్ట్రం? దేహీ దేహీయని అడుక్కోవడానికా? తెలుగు తల్లీ! తెలంగాణా తల్లీ ఎప్పటికి వీరి కళ్ళు తెరిపిస్తావు? అంతవరకూ నీ మెడలలో మల్లెపూదండలు వేయలేని దీనులమమ్మా!



బుధజన విధేయుడు
**– గోటేటి శ్రీరామారావు**


Editor : **GOTETI SRI RAMA RAO**, Printed, Published & Owned by **G.V.RAO**, Associate Editor at **GOTETI GRAPHICS**, 16 (64), Thambiah Reddy Road, West Mambalam, Chennai - 33.
Phone : 91-44-24742091, 91-44-23716322, 91-44-24894145 - Tele Fax : 91-44-23716322
**www.pramukhandhra.org/E.mail : pramukhandhra95@gmail.com**
**YEARLY SUBSCRIPTION : RS. 216/- PROMOTERS SUBSCRIPTION : RS. 2116/-**



# జయ- ఉగాది పర్వమున సిద్ధేశ్వరానంద భారతిస్వామివారు పావన గంగా క్షేత్రమైన 'కాశీ'లో ఉన్నారు

## - కాశీ ఆంధ్రుల పుణ్యమేమని చెప్పను -

## - అక్కడ సన్మానములందుకున్న తెలుగు కవుల నేమని పొగడగలను ! -

సిద్ధేశ్వరానంద భారతీస్వాముల వారు పేర్మిగల పెద్దకవి. కవి కులపతిగా హిందూ కళాశాలపతిగా, కాళీ అనుగ్రహాధిపతిగా, విద్యావిజ్ఞాపతిగా, కవి, ఆశుకవిగా, ప్రబంధ కవిగా, ప్రబోధకవిగా, అవధానకర్తగా, కవిదర్బారు ప్రయోక్తగా సమన్వయకర్తగా, శ్రీనాథకవి పీఠస్థాపనకర్తగా పేర్మిగాంచిన **కులపతి – యతిగా** ప్రఖ్యాతినొందిన ఉచ్చస్థితి ఆయనకే దక్కింది.

ఇతఃపూర్వాశ్రమంలో ప్రసాదరాయకులపతిగా సార్ధకనాములయ్యారు. ఇటు విశాఖపట్టణంలోను, అటు అమెరికా నగరములోనూ పేరెన్నికగన్న హోటల్లో గదుల్లో వారి గదిప్రక్కన గదిలోనే బసచేసిన అదృష్టం కలిగింది. సిద్ధేశ్వర (కుర్తాళం) పీఠాధిపత్యం వహించిన అనన్తరమ్ గుంటూరులో వారుండే వేదికపై కూర్చుండే భాగ్యం కలిగింది. వారు యతి ఆశ్రమం స్వీకరించిన తరువాత ఆమెరికా న్యూజెర్సీలో ఉన్న మా 3వ అబ్బాయి నాగసాయి ప్రసాద్ యింట్లో స్వామివారికి భిక్షావందనం సమర్పించడం, అటు తరువాత చెన్నయ్‌లోని మా పెద్దబ్బాయి వేంకటేశ్వరరావు శ్రీస్వామివారికి భిక్షావందనం చేయడం మరో అదృష్టం.

అదృష్టాలలోకి అత్యంత అదృష్టం కాశీలోని తారకరామాంధ్రాశ్రమంలో వారు దగ్గరుండి నాకు ఆయుర్హోమం చేయించి, వారే స్వయంగా పూర్ణాహుతిలో పాల్గొనడం, ఆ రోజు కార్తీక సోమవారం కావడం, ఆ సాయంత్రం ఆంధ్రాశ్రమంలో వారి సమక్షమున వారు అధ్యక్షపీఠమునలంకరించి నన్ను సత్కరించడం జీవితంలో మరుపురాని మేల్సంఘటన.

చెన్నయ్‌లోని జర్మనుహాలులో మార్చి 14, 15, 16 వ తేదీల్లో అంకిత భక్తులు, 'శివా గాథలహరి' అనుగ్రహించేట్టు చేసారు. సనాతనా భ్యుదయమును కోరే హేమాహేమీలైనవారీ సభలో పాల్గొన్నారు. ప్రారంభం రోజున నేను నూతన వస్త్రములనూ, ఫలములను సభా ప్రారంభసమయంలో సభక్తియుతంగా వారికి సమర్పించడం, వారు నన్ను ఆశీర్వదించడమే గాకుండా, మాన్యులు, ప్రముఖ పత్రికా సంపాదకులు శ్రీమాన్ పొత్తూరి వెంకటేశ్వరవరేణ్యులు రచించిన **'యతీ–కులపతి'** గ్రంథాన్ని ఆవిష్కరించిన తొలిప్రతిని స్వామివారు నాకు అనుగ్రహిస్తూ, మరొకసారి దీవెనలందచేసారు.

పురాణాంతర్గతమైన విషయాలను విశ్లేషించడం స్వామివారికి ఏడేళ్ళ వయసు నుండే అలవడిన విద్య. శివగాథాలహరి ప్రారంభంలో వ్యాసభగవానుడు విశ్వనాథుని ఆలయంలో విష్ణువే గొప్పవాడని ప్రవచించడం, పరమేశ్వరుడే గొప్పవాడని వాదనాంశములో విష్ణుభగవానుడు ప్రత్యక్షమై పరమేశ్వరుడే గొప్పవాడను వ్యాసుని వాగ్భూషితంగా చెప్పించడంలో స్వామివారి సాధుసౌమ్యవ్యక్తీకరణ నన్నే గాకుండా సభలోని శ్రోతలను ఆకట్టుకోవడం ఒక విశేషం. కాగా, వారు వ్యక్తీకరించిన అద్భుతాంశాన్నందు వివరించలేని అశక్తతనన్నా రోజున శరీర నొప్పుల శక్తి ముందు వీగిపోయింది. రామాయణ, మహాభారత భాగవత అష్టాదిపురాణాలూ స్వామివారిలో నిటలాక్షునిలా ఉన్నాయ్ ప్రవచనంలోని సౌమ్యత్వం వారికే ఉందని ప్రణామములుతో ఈ వ్యాసాన్నిందు పొందుపరిచాను. ●

*If you want Comfortable Stay - Stay at*

badam group


**BADAM BALAKRISHNA HOTEL**

6-1-1081, Lakdi-ka-pool, Hyderabad - 500 004.
Grams : HOTELKRISH
Phone : 23231652, 23231653, 23231654, 66784151, 66784153
Fax : 040 66663114

### తెలుగులో తొలి జ్ఞానపీఠ అవార్డు గ్రహీత

# కవిసామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ


అందరూ అనుదినమూ తింటున్న మనం, శ్రీరామాయణ సుధారసాన్ని ఎన్ని పర్యాయములు ఎందరు వ్రాయలేదు. ఎంతమంది ఆ ధర్మజ్ఞుని కొనియాడలేదు. "అందుకే నేను శ్రీరామాయణ కల్పవృక్షాన్ని రచించారంటూ శ్రీరామాయణ మానసుడై తీర్చిదిద్దిన కవి సామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణగారు. వారిని జ్ఞానపీఠం అవార్డు వరించడం తెలుగు లెల్లరకూ గర్వించదగిన విషయం! తెలుగు సాహిత్యంలోనే ఒక కొత్త శకానికి ఆద్యుడైనవారూ. పాద్యుడైనవారు విశ్వనాథ సత్యనారాయణ. తమ గురువులు చెళ్ళపిళ్ల వేంకట శాస్త్రులుగారికి మించిన శిష్యుడైన విశ్వనాథ తన శ్రీరామాయణ కల్పవృక్షం ద్వారా శ్రీరామచంద్రుణ్ణి తన హృదయ సీమలో ప్రతిష్ఠించుకుని తెలుగు సాహితీ సీమ గరిమికి పేరిమిగూర్చారు. ఆయనకు జ్ఞానపీఠ అవార్డు వరించడం ఇప్పటి వారికీ ఎరుక కావాలి.!



విశ్వనాథసత్యనారాయణ (1895–1976) తెలుగు సాహిత్యానికి తొలి జ్ఞాన్‌పీఠ్ అవార్డు తెచ్చిపెట్టిన 'కవిసామ్రాట్'కు పద్మభూషణ్ పురస్కారాన్ని పొందిన తెలుగు కవి.

విశ్వనాథ గారి గురువులు చెళ్ళపిళ్ళ వేంకట శాస్త్రి, వారి గురువులు శ్రీపాదకృష్ణమూర్తి. విశ్వనాథ్ ఉపాధ్యాయుడిగా పనిచేస్తూనే ఎంఏ పూర్తి చేశారు. పలు కళాశాలల్లో అధ్యాపకునిగా పనిచేశారు. గాంధీ పిలుపుతో ఉద్యోగం మాని స్వాతంత్రోద్యమంలో పాల్గొన్నారు. ఇరవైఏండ్లకే విశ్వేశ్వర శతకం రాశారు. పాత్రల సృష్టిలో ఆయనది ప్రత్యేకశైలి. ఆయన రాసిన వేయిపడగలు, కిన్నెరసాని, రామాయణకల్పవృక్షం, ఆంధ్రపౌరుషం విశేష ప్రాచుర్యం పొందాయి. ఈ తొలి జ్ఞానపీఠ గురువును సంస్మరించుకోవడం మన ధర్మం. ●

# భారతీయం



## అభారతీయం కావించకండి

క్రమబద్ధమైన జీవితవికాసానికి, పాపపుణ్య విచక్షణ ద్వారా సమాజ భద్రతా వికాసాలకు, ఇహపర సాధనకు దైవభక్తి అవసరం. మనమంతా భగవంతుని బిడ్డలమనీ, అంతటిలో, అందరిలో ఆ పరమాత్మ నిండి వున్నాడని నమ్మి అందరిపట్ల మానవత్వంతో మసలడానికి, ఆత్మసంయమనానికి, వ్యక్తిగత శీలవికాసానికి దైవభక్తి ఎంతో ముఖ్యం. ఆధ్యాత్మికతకు చరమ లక్ష్యమైనది. మోక్షం భగవంతుని చేరడమనే లక్ష్యం. అదే మానవుణ్ణి ఉత్తమోత్తమునిగా తీర్చదిద్దుతుంది. ఆధ్యాత్మికత, పారమార్థికతలే భారతీయుని ఊపిరి, ఇవాళ దైవభక్తిలో నిజమైన ఆధ్యాత్మికత ఉన్నదో లేదో కూడా ఆలోచించుకోవాలి. దేశం సమాజం, సంగతి పట్టని దైవభక్తి, నిజమైన భక్తియేనా?

**దేశభక్తి:** దేశాన్ని తల్లిగా ఎంచి, ఆమె సంతానమైన మన సమాజమంతటినీ తోబుట్టువుగా భావించి, దేశ ప్రజల శ్రేయస్సుపట్ల నిబద్ధతగా ఉండాలి. మొదటి ప్రాధాన్యత దేశానికి యివ్వాలి. ఆ తర్వాతనే నా కుటుంబం దేశభక్తుని లక్షణం. ఇదే జాతీయ శీలమంటే ఇదే. దేశభక్తి కలిగివుండడం మానవుని ప్రాథమిక లక్షణం. దేవునిపై నమ్మకం లేకపోవడం వారి వారి హక్కు కావచ్చు. దేశ భక్తిలేకపోవడం నేరం. దేశం, సమాజం పట్ల ఉపేక్ష భావం కూడా నేరమే.

దైవభక్తికి దేశభక్తికి సమన్వయం. సమాజంలోని అందరిలోనూ భగవంతుని చూడగలిగి దేశశ్రేయస్సుకు అనుగుణంగా జీవించడమే. దైవభక్తితో గుణం పెరుగుతుంది. కనుక దైవభక్తి విత్తనంలోని రెండుబద్దలు విడదీయరానివి. భారత మాతే ఆ విత్తనం. ఆమెలోనే దైవం ఉన్నది. హిందువు వ్యక్తిగత లక్ష్యమైన మోక్షమూ సమిష్టిగత లక్ష్యమైన కృణ్వంతో విశ్వమార్యమ్, సర్వేజనాః సుఖినోభవన్తు వసుదైక కుటుంబంతో మూడింటి పరమార్థం నెరవేరుతాయి. ప్రపంచమంతటినీ మానవతా సంస్కారాలతో నింపుదామనే ప్రాచీనుల దృక్పథం. మన జాతి వికసించేనాటికి ఇతర దేశాలు ఉద్భవించలేదు. కళ్లుకూడా తెరువలేదు. ప్రాచీన గ్రంథాలైన వేదాలలోని అత్యంత వికసిత జీవితవిధానం నిక్షిప్తమై వున్నది. మనకు వేదాలు ఆధారం. మన జాతులన్ని ఏడు ఎనిమిది శతాబ్దాలవి! ఇతరు లవి నాలుగున్నర శతాబ్దాలే.

**భారత భారతీయత: 'మాతా పృథ్వీ పుత్రో హం పృథివ్యాః'** ఈ పుడమి నా తల్లి. నేనామె పుత్రుడను, 'పృథ్వివ్యాస్సముద్ర పర్యంతాయేకరాట్' సముద్రపర్యంతం ఉన్న భూమి ఒక రాష్ట్రం వేద సూక్తులు. ప్రపంచంలో చాలా దేశాలను మనవాళ్లు చుట్టివచ్చినప్పటికీ మన పుణ్యక్షేత్రాలు వంటి క్షేత్రాలు ఎక్కడా లేవు. 'తతోన్యాభోభోగభూమయః' (తతిమావి భోగభూములు) విష్ణుపురాణం, మహా భాగవతం ఇంకా ఇతర వాఙ్మయం అవతరించడానికి భారతదేశం భగవంతునిచే ఎన్నుకొనబడినది. స్వర్గమోక్ష ద్వారం భారతదేశం మాత్రమే.! కృష్ణ సారమృగం కేవలం భారతదేశం అంతటా సంచరిస్తుంది. కనుక ఇది యజ్ఞభూమి మనదేశంలో జన్మించిన మహాత్ములకు మాత్రమే భగవత్సాక్షాత్కర మైంది.

**భారతదేశం మనకు తల్లి, తండ్రి, గురువు:** హిమాలయాలకు దక్షిణాన వ్యాపించియున్న భూమి భారతభూమి. ఈ భూమి సంతానం భారతీయులు అని విష్ణుపురాణం చెబుతోంది. మనలను కన్నతల్లి మోసేది నవమాసాలే! భారతమాత మనలను జీవితాంతం మోస్తుంది. జీవితం ముగియగానే తనలో కలుపుకొంటుంది. నిద్రలేవగానే పాదస్పర్శను క్షమించమని భూమాతను ప్రార్థించడం, ఇల్లు కట్టుకోవడానికి నేల త్రవ్వడానికి ముందు భూమాత అనుమతి కోరడం. సంకల్పంలో **భరతవర్షే భరతఖండే** అనీ, **గంగేచ యమునేచైవ గోదావరీ సరస్వతీ..'** అని చెప్పుకోవడం ప్రవర.

**రక్షించేవాడు తండ్రి:** పోషించేవాడు తండ్రి. ఉత్తరాన హిమాలయాలు, మూడువైపులా సముద్రంతో శత్రువుల నుండి అతిశీతల అతిఉష్ణ వాయువుల నుండి మనలను కాపాడుతున్న ప్రకృతి, నైసర్గికత ఉన్నది. సస్యశ్యామలమైన రత్నగర్భ అయిన ఈ భూమి మనలను పోషిస్తోంది. భరతభూమి మనతండ్రి.

మన మాతృభూమి తొలిపేరు 'అజనాభం' (బ్రహ్మ దేవుని బొడ్డు) అంటే గురువు. ఈ దేశంలో జన్మించిన మహాత్ముల నుండి మానవులంతా తమతమ నడవడికలను నేర్చుకుంటారు అని మను శాసనం. వివిధ జ్ఞాన, విజ్ఞాన శాస్త్రాలకు భారతదేశమే మూలం. కనుక ఇది విశ్వగురువు.

**పుణ్యభూమి:** విదేశాలకు వెళ్ళిన వివేకానందుడు మన దేశంపై కాలు పెడుతూనే అమాంతం నేలపై సాగిలపడి ఆ ధూళితో తన ఒళ్ళంతా పవిత్రం చేసికొన్నాడు. "రెండేండ్లుగా విదేశాలలో తిరగిన నేను అపవిత్రుడనయ్యాను. అవి భోగ భూములు. పవిత్రమైన నా దేశ ధూళితో పవిత్రం చేసికొంటున్నాను" అన్నారు.

**ధర్మభూమి :** ఈ చరాచరా సృష్టిలో సామరస్య నిర్మాణం చేసేదే ధర్మం. ఈ ధర్మ కల్పన గల భారత ధర్మం హిందూ ధర్మమే. దారుణమైన బానిసత్వాన్ని అనుభవిస్తూ మన పూర్వీకులు ధర్మాన్ని కాపాడుకొంటూ వచ్చారు.

**ప్రత్యక్ష దైవం పరాశక్తి :** "విశ్వానికంతటికీ దివ్యజనని, పరాశక్తి సజీవ ఆవిష్కృతిగా భారత భూమిని మహాయోగి అరవిందులు సాక్షాత్కరించుకొన్నారు. ఈ దేశంలోని రాయి - రప్ప చెట్టు - పుట్టా, ప్రతిపక్షీ ప్రతి జంతువూ మనకు పూజనీయాలే!

**గోమాత-భూమాత-నదీమాత-తులసీమాత :** భారతీయుల ఇంటి పూజా మందిరాల్లో కొన్ని కాలాలపాటు ఆయా దేవీదేవతల స్థానంలో భారతమాత పూజలందుకొన్న భారతదేశం ప్రపంచానికే ఆదర్శమై నిలిచింది. తిరిగి ఆధ్యాత్మిక శిక్షణను ప్రసాదించే దిశగా ఎదుగుతుంది' అని వివేకానందుడంటాడు.

**జాతీయ ఏకాత్మత :** మన జాతీయ ఏకాత్మత, హిందూ రాష్ట్రం స్వయంభువులు. ఇదెవరి భిక్షో కాదు. ఈ మృత్తికలోంచి నిర్మాణమైన ఈ సమాజం కాశ్మీరు నుంచి కన్యాకుమారి వరకూ ఒక్కటే! మనమంతా ఆ తల్లిస్తన్యపానం చేస్తున్నాం. కనుక ఏ వేషభాషాది బేధాలు మనం పాటించం.

**సర్వదేవతా, సర్వతీర్థ సమిష్టి :** మనదేశంలోని మతాలవారు ఒకనాటి హిందువులే. వాళ్లు ఈ దేశాన్ని తమతల్లిగా భావిస్తూ తమ మతాల ధర్మాలను తాము అవలంభించుకోవాలి. హిందువులు తమ ఇష్టదైవాలలో భారతమాతను దర్శించు కోవాలి. భారతమాతనే ఇష్టదైవంగా ఆరాధించాలి. 'అందరిలో భగవంతుడున్నాడు' అని నమ్మే సిద్ధాంతం హిందూ సిద్ధాంతం.

**ఆచారణకు ప్రాధాన్యత నిచ్చిన పాశ్చాత్యులు :** మనలాగా గొప్ప సిద్ధాంతాలు చెప్పకపోయినా పాశ్చాత్యులు ఇల్లూవాకిలీ సంపదలు వదలి వేలాదిమైళ్ళు వెళ్లి అక్కడి దీనులకు, అభాగ్యులకు సేవ లందిస్తారు. తమ మత వ్యాప్తి కోసం త్యాగం చేస్తారు. తమ బిలియన్ల సంపాదనను తృణ ప్రాయంగా మానవసేవా కార్యక్రమాలకు ధారపోస్తారు. మానవసేవ అంటే. సర్వేజనా స్సుఖినో భవన్తు అని మాత్రం వల్లెవేస్తాం; ఆచరణలో చూపం. ●

SRI RAJARAJESWARI JEWELLERY

The Oldest Jewellery Shop in Pondy Bazaar


81, Pondy Bazar, T. Nagar, Chennai - 600 017.
Phones : 28152387, 28154653

*The Purest Treasurer Mortal Times Afford is Spotless Reputation*

# సామాన్యులతో చెలిమిచేసి వారి లేమితనాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన పత్రికా రచయిత

# పాలగుమ్మి సాయినాథ్

## -పదహారు అణాల తెలుగుమాగాణ్యపువాడు-



అది పాలగుమ్మి. అతిచిన్న కుగ్రామం. ఆ గ్రామంలో పాలగుమ్మి జగన్నాధం పేరిమి సద్గుణ గరిమ కలవాడు. దేశభక్తి గల దేశాభిమాని. ఆయన కుమారుడు సూర్యారావు. తెల్లదొరలా ఉన్నప్పటికినీ అతి శాంత స్వభావి. మంచి సంస్కారంగల విద్యావంతుడు. కేంద్రమంత్రివర్గంలో కార్మికశాఖా మంత్రిగా ఉన్న వరాహగిరి వెంకటగిరి (వి.వి.గిరి) అనుంగు కుమార్తె సరళనిచ్చి ఢిల్లీలోనే వివాహం జరిపినట్లు నాకు జ్ఞాపకం. ఈ వివాహానికి మగపెళ్ళి వారు రాజఠీవితో వెళ్ళడానికి నరసాపురం నుంచీ ఓ ప్రత్యేక రైలు బోగీ ఏర్పాటు చేసినట్లు నాకు బాగా గుర్తు. పాలగుమ్మి కివతల కస్తూరి వారి సావరం (బి. సావరం అంటారు) మా మేనమామ కస్తూరి సూర్యసుందర రావుగారు తదితర ఆరువేల నియోగి బృందం వివాహానికి వెళ్ళినట్టు గుర్తు.

కార్మిక నాయకునిగా, వరాహగిరి వెంకటగిరి (వి.వి.గిరి)కి ఆసేతుహిమాచల పర్యంతమూ ఎంతోపేరు ఉండేది. ఆయన ఆనతిస్తే చాలు కార్మికులు ఎటువంటి సమ్మైనైనా విరమించి విధుల్లోకి చేరేవారు. అందుకే నెహ్రూ ఆయన్ని పిలిచి కేంద్ర మంత్రివర్గంలోని కార్మికశాఖ నప్పగించారు.

అటు తరువాత భారతప్రభుత్వ ఉపాధ్యక్షులు (వైస్ ప్రెసిడెంటు)గాను, ఇందిరాగాంధీ కాలంలో రాష్ట్రపతి (భారత రిపబ్లిక్ ప్రెసిడెంటు)గాను ఎన్నికయ్యారు. ఈ విషయము మన వ్యాసానికి అప్రస్తుతమైనప్పటికినీ– అలాంటి విఖ్యాత వ్యక్తికి పాలగుమ్మి సాయినాథ్ మనుమడు కావడం గొప్ప విషయమే! పిత్రువర్గ ం వారూ పితామహుడైన (తాతగారు) గొప్ప వ్యక్తే! అయితే యిక్కడ వంశవృక్షపరంగా కాకుండా, నాకు పాలగుమ్మి సూర్యారావు (సాయినాథ్ తండ్రి) గారు మంచి శ్రేయఃకాముడు. మద్రాసులోని ఆంధ్రా సిమెంట్ (దుర్గా సిమెంట్) ప్లాంట్ డిప్యూటీ మేనేజర్‌గా పనిచేసేవారు. నేనంటే ఆయనకు అమితమైన ప్రేమ. నేనపుడు గృహనిర్మాణం చేసుకుంటున్న సమయం. ప్లాంట్‌నుంచే నాకు సిమెంటు లభించే సదుపాయం చేసారు. అందుకే నా యిల్లు యిప్పటికినీ పటిష్టంగా ఉన్నది. నాకు నా గోటేటి పబ్లిసిటీస్ తరఫున సిమెంట్ ప్లాంట్ తాలూకు ప్రకటనలను ఆంగ్ల దినపత్రికల్లో వేయించే, అవకాశమూ కలిగింది. అంతేకాదు నేను ఇంట్లో చేసిన విందు కార్యక్రమాలను ఆర్థికపరంగా అదుపులో పెట్టడం కూడా సూర్యారావుగారి చలువే! ఆయన అకాలమరణం నా జీవిత పురోగమనానికి ఒక దెబ్బేనని చెప్పుకోవాలి. అంతటి శ్రేయఃకామీ, బంధుజనుడూ, నాకు లభించలేదు. ఇదంతా సాయినాథ్ గురించి చెప్పేముందు ఆ అనుబంధం చెబుతూ సూర్యారావు గుణగణాల్ని పునశ్చరణం చేసుకొనే అవకాశం కలిగింది. అపుడపుడూ గిరిగారింటిలో (త్యాగరాజనగర్‌లోని గిరీ స్ట్రీటు) సీతా రాములు వంటి సరళా– సూర్యారావు దంపతుల్ని దర్శించడమొక సువర్ణావకాశమని సుదీర్ఘమైన ఈ ఉపోద్ఘాతంలో చెప్పడం జరిగింది. సాయినాథ్ శిశుప్రాయం తక్క, బాల్యం, విద్య, ఉద్యోగం వంటి విషయాల్ని చూచే అవకాశం నాకు కలుగలేదు. ఎన్నార్ చందూర్ స్మారక అవార్డునందుకుంటున్న సమయంలో సాయినాథ్‌ను చూడడం, కౌగలించుకోవడం, వారి జనని సరళా సూర్యారావును కలిసి మాట్లాడడంతో ఇది మల్లెల వేళయని, మధు మాసమనీ తొందరపడి ఓ కోయిల ముందే కూసిందీ యన్న గీతికా అనుభూతి కల్గింది. ఇంతటి ఉపోద్ఘాతం అవసరమా యని మీరు అడుగవచ్చు. నాలో నేను తన్మయత్వం చెందడానికి అవసరమే!

పర్వత శిఖరాగ్రము నధిరోహించి పరిక్రమణం చేసేవారు, క్రిందకు దిగి, ఆ పర్వతముకు ఆశ్రయమిచ్చి, అధోగతి జీవనం గడుపుతూన్న బడుగుజీవితాల్ని చూడరు. అసమ, అసమానస్థాయికి ఎదిగిన ఆంగ్లవారపత్రిక 'బ్లిట్జ్'లో దశాబ్దం పాటు సంపాదకవర్గంలో పనిచేయడం సామాన్య విషయం కాదు. ఈజిప్టు అధ్యక్షుడు నాజర్ ఇంటర్వ్యూకు నాజరే సంపాదకుడు కరెంజియా తనతో ఇంటర్వ్యూకోసమై ఒక ప్రత్యేక విమానాన్ని పంపడం పత్రికాచరిత్రలో అపూర్వం. అలాంటి అత్యంత ప్రాముఖ్యతగల 'బ్లిట్జ్' పత్రికలో దశాబ్దం పనిచేసి కూడా తన పరిశోధనాత్మక పత్రికా రచయిత్వాన్ని విస్తృతీపరచడం కోసం పత్రికను విడిచిరావడం ఒక సాహసమైతే, సాలుకు 270 రోజులు గ్రామీణ ప్రాంతాలను పర్యటించడం మరో సాహస విశేషం.



వలసకూలీల కష్టాన్ని విశాల విశ్వానికి తెలియచేసిన ఘనత సాయినాథ్‌దే. బడుగు, గ్రామీణ రైతులు పడే కష్టాలను, పాము కాటు మరణాలను కళ్ళకు గట్టినట్లు తెలియచేశారు. వలస కూలీలతో కలిసి ఆయన బస్సు ప్రయాణములు చేసారు. ఏ తెల్లవారిగట్లో, కోడి కూడా కూయని తొలిజాము 3 గంటల వేళల్లో పొలానికి కరెంటు వస్తుందని పొలానికి వెళ్లి మోటార్ స్విచ్ ఆన్ చేయడానికి వెడ్తూనపుడు నాగుపాము కాటు వేయడం, విష విరుగుడు అందక, నురగలు గ్రక్కుకు చచ్చిన ఎందరో చిన్న రైతుల మరణాలను విశ్వానికెరుక పరచిన (మిగతా 7వ పేజీలో)

# సమర్థుడైన ఐ.ఏ.ఎస్. అధికారి యశోదా కృష్ణారావు పట్ల న్యాయం జరుగలేదు!

అవిభాజ్య ఆంధ్రప్రదేశ్‌కు ప్రధాన కార్యదర్శి కాదగిన అన్ని అర్హతలూ, శ్రీ యశోదా కృష్ణారావు కున్నాయ్. తిరుమల తిరుపతి దేవస్థానముల కార్యనిర్వహణాధికారి పదవికి వన్నె గూర్చినవాడు. కార్యనిర్వహణాధికారం చేపట్టిననాడు మారువేషంలో తలపాగా చుట్టుకుని యాత్రీకులు పడే కష్టాలను గ్రహించినవాడు. ఆధ్యాత్మిక చింతన, అంకిత భావం కలవాడు.

ఏ సమయాన ఎక్కడ ఉంటారో అనేది ఆయన ప్రైవేటు కార్యదర్శికి కూడా తెలిసేది కాదు. ఎక్కడ ఏలోటు కనిపెట్టి వేటు వేస్తాడోనని అధికార గణం భయపడేది. అందర్నీ గడగడలాడించినా, అతి సౌమ్యుడు. హానిపరుడు కాదు. ఇచ్చిన టైముకు సరిగ్గా కార్యాలయంలో ఉండేవాడు. ఒకసారి నేను రొప్పుతూ, ఎంతగానో దస్సిపోయి వారి కార్యాలయ గదిలో ప్రవేశించాను. ఆయన ఆప్యాయతతో పలుకరించి, ఓ సోఫా మీద సేదతీసుకోమని మంచి తీర్థం యిచ్చి గౌరవించిన వ్యక్తి.

ఆయన పదవీకాలంలోనే 20 సంవత్సరాల అనన్తరం శృంగేరి జగద్గురువులు తిరుమల తిరుపతి, తిరుచానూరు, మంగాపురం దర్శనం ఏర్పాట్లును గురుభక్తితో దగ్గరుండీ చూశారు. ఏ అధికారికిచ్చే గౌరవాన్ని ఆ అధికారికిస్తూ, వారినుంచీ పని రాబట్టడంలో అగ్రగామి. నేను ఎందరో కార్యనిర్వహణాధికారులను చూసాను. యశోదాకృష్ణారావు తరహాయే వేరు. ఎంతో అనుభవం, సర్వీసు కల యశోదా కృష్ణారావును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వపు ప్రధాన కార్యదర్శి పదవికి అర్హుడైనప్పటికినీ అవకాశం యివ్వకపోవడం అస్మదీయుల కెంతో బాధకల్గించింది. ●



శాలువా కప్పి అభినందించారు.



'అధ్యాత్మ రామాయణం' తెనుగింపు రచయితగా సత్కరించారు.

(6 వ పేజీ తరువాయి) పత్రికా రచయిత పాలగుమ్మి సాయినాధ్. బస్సు ప్రయాణంలో ప్రతీ ఒక రైతునూ, కూలీని, సేద్యమే బ్రతుకుగా ఉన్నవారినీ సాయినాధ్ పలుకరించి వారి కష్టాలను తెలుసుకొనేవాడు. పీపుల్స్‌వార్‌వారూ, ఎల్‌టిటీఇ వారూ ఈ విషపు మందును విస్తారంగా కొనుగోలు చేయడమీ మరణాలకు కారణమనే చేదు నిజం 2001లోనే ప్రపంచానికి తెలియచేసినవాడు, ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు మెడలు వొంచి పట్టించుకునేలా అధికారయంత్రం కళ్ళు తెరిచేలా ప్రయత్నించినవాడు సాయినాధ్! ఈ కథనం అంతా అంతర్జాతీయంగా వార్తాప్రపం చం ప్రచురించింది. అన్యాయాన్ని నిలదీసే వార్తల రచనా దృక్పథం సాయి నాధ్‌ది.

ఢిల్లీలోని జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయంలో రోమిల్లా థాపర్, కె.ఎన్. ఫణిక్కర్, సర్వేపల్లి గోపాల్, బిపిన్‌చంద్ర వంటి చరిత్రకారుల శిష్యరికం, ఏ సమస్య నైనా భిన్నమైన కోణంలో చూసే అలవాటు ఆయనకు విద్యార్థిదశలోనే అలవడింది. బలమైన వామ పక్ష విద్యార్థి ఉద్యమానికి కేంద్రమైన జె.ఎన్.యు.లో చదువు, ప్రగతిశీల భావాల వైపు మొగ్గేలా చేసింది. హిస్టరీలో ఎమ్మే పూర్తిచేసుకొని యునైటెడ్ న్యూస్ ఆఫ్ ఇండియా (యూ.ఎన్.ఐ)లో చేరారు. వివిధ పత్రికలకు యు.ఎన్.ఐ అందించిన వార్తల్లో ఎన్ని ప్రచురితమయ్యాయో లెక్కగట్టడం వీలుకానిది. సెలెబ్రిటీల వార్తలకు ఇచ్చినంత ప్రాధాన్యం రైతులకూ ఇవ్వడంలేదనే విషయాన్ని సాయినాధ్ గమనించారు.

మన దేశంలోని 2,937 పాఠశాలల్లో ఉపాధ్యాయులే లేరంటూ 'నేషనల్ కౌన్సిల్ ఫర్ ఎడ్యుకేషన్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్' విడుదల చేసిన నివేదిక ఆయన జీవిత దృక్పథాన్నే మార్చేసింది. ఆ వార్త ఆధారంగా ఆయన ఆవేదనతో రాసిన వ్యాసం దేశంలోని ప్రముఖ పత్రికల్లో పతాకశీర్షికయింది. పత్రికారచన పట్ల ఆయనకు మమకారం ఏర్పడటానికి అదే కారణం! 1993లో బ్లిట్జ్ పత్రిక నుంచి బయటకు వచ్చి ఫ్రీలాన్స్ జర్నలిస్టుగా జీవితం ప్రారంభించారు. టైమ్స్ ఆఫ్ ఇండియా ఫెలోషిప్ కోసం జరిగిన ముఖాముఖిలో... గ్రామీణ భారత సమస్యల్ని వెలికితీయడంలో తన భవిష్యత్తు ప్రణాళిక గురించి వివరించినప్పుడు 'దీనిపై మా పాఠకులకు ఆసక్తి ఉండదనకుంటా' నని ఓ బోర్డు సభ్యుడు అన్నారు. 'వారి తరపున మాట్లాటానికి మీరు వాళ్లను ఆఖరిసారిగా ఎప్పుడు కలుసుకున్నారు' అని ఘాటుగా సమాధాన మిచ్చి మరీ ఫెలోషిప్‌కు ఎంపికయ్యారు. 'మీరు రాసిన అన్ని వ్యాసాలు ప్రచురించలేం అన్న టైమ్స్ అంతర్జాతీయ పత్రిక ఆ తర్వాత ఆయన రాసిన ఏ వ్యాసాన్నీ కాదనలేక ప్రచురించింది. అభివృద్ధిపేరుతో ప్రభుత్వ నిధుల్ని నాయకులే స్వాహాచేయడం, కరవు, పేదరికం ఇతర అంశాలతో రాసిన ఆ కథనాలే పుస్తకంగా వచ్చాయి. అభివృద్ధి జర్నలిజం స్వరూపాన్నే మార్చేసిన సాయినాధ్ ఆ అంశంపై జాతీయ అంతర్జాయీ స్థాయిలలో విస్తృతమైన చర్చ జరిగేలా చేశారు. ఈ విషయంగా ప్రసార సాధనాలను విమర్శించడానికి కూడా ఆయన వెనుదీయలేదు. ముంబాయిలో లాక్మే ఫ్యాషన్‌షో జరిగితే అధిక సంఖ్యలో అక్రిడేటెడ్ జర్నలిస్టులు హాజరయ్యారు. జాతీయ పత్రికలు, టెలివిజన్ ఛానళ్లలో ప్రముఖంగా ప్రచారం ఇచ్చారు. కనీస వేతనాల కోసం లక్షలమంది వ్యవసాయ కూలీలు ఢిల్లీలో ఆందోళన చేస్తే ఎవరూ పట్టించుకోలేదంటూ సాయినాథ్ నిశితంగా విమర్శించారు. భారతదేశంలోని పత్రికలు పైనున్న ఐదుశాతం మంది కోసం రాస్తానని బహిరంగంగానే ప్రకటించారు. ప్రతి జర్నలిస్టూ ఫోటోగ్రాఫర్ అయి ఉండాలని సాయినాథ్ గ్రామీణ భారతంలో మహిళల వెతలను చిత్రీకరించారు. వివిధ రాష్ట్రాల్లో గ్రామీణ పేద మహిళల గురించి ప్రత్యేకంగా ఫోటోల ఎగ్జిబిషన్ నిర్వహించారు. 'ఓ గిరిజన మహిళ, చెరువు దగ్గర నిలుచుని కొంతమేర చీరను ఒంటికి చుట్టుకొని మిగిలిన భాగాన్ని ఉతుక్కుంటోంది. ఒరిస్సాలోని మల్కనగిరి జిల్లాలో కనిపించిన యదార్థమిది. బీహార్‌లోని గొడ్డా జిల్లా లాల్మతియా గ్రామంలో ఓ వ్యక్తి మూడు బొగ్గుమూటల్ని సైకిల్ మీద పెట్టుకొని మూడు క్వింటాళ్ల బరువు అతికష్టంగా లాక్కుని వెళ్తున్నాడు. అతనికి సాయం చేద్దామని అయిదునిమిషాలు తోయగానే అలసిపోయానన్నారు. అదేబరువుతో రోజూ 40 కి.మీ. దూరం ప్రయాణించి వాటిని అమ్ముకుంటే అందుకు అతనికి ముట్టే ప్రతిఫలం రూ.10. ఆప్రాంతంలో దాదాపు మూడువేలమందికి అదే ఆధారం. ఇలా వినడానికే గుండెలు తరుక్కుపోయే ఇలాంటి ఎన్నో దృశ్యాలను సాయినాథ్ చూశారు. ఆ ఆవేదననుంచి పుట్టిన ఆవేశం, పదును సాయినాథ్ కలంలో కనిపించాయి. ●

# ఈ లోకం నాది అనుకోవడం, నావల్లనే సకలమూ జరుగుతుందనుకోవడం పొరపాటు

**లోకంలో ఆరాట పోరాటములు సాగుతున్నాయ్! యుద్ధం చేయనని, స్వజన బంధుగణమును చంపననీ చెప్పడమూ పొరపాటే! నాకు సర్వమూ తెలుసు నేనే క్షణిక కాలంలో సకలమూ మార్చేస్తాననుకోవడమూ పొరపాటు! నీవు కర్తవు కావు లోకంలో కార్యభర్తవు కావు సర్వానికీ నేనే కర్తను. సర్వమూనూ సృజించే వాణ్ణి సంహరించే వాడిని నేనే! భగవాన్ ఉవాచ.**

ఇది చేస్తా, అది చేస్తా, సింగపూర్ చేస్తామంటూ ప్రజను 'పూర్' చేయడం కూడా అదొకయిజం. సర్వమూ తన చేతుల్లో ఉందనుకోవడం ఒక భ్రమే! 67 ఏండ్లుగా జనులను మభ్యపెడుతున్నారు. ఏదో చేస్తామంటున్నారు. ప్రగల్భాలు నిజం కావు.

జనుల 'గీత'ను మార్చకలిగే 'భగవద్గీత'ను చదవండి.

బంధుస్వజనులను చంపనని రథం దిగివచ్చిన పార్థుణ్ణి పరంధాముడు చూచి చిరునవ్వు నవ్వాడు. చిరు - బుద్ధిని గర్హించాడు.

చంపడం, చంపబడడం, చంపకపోవడం నీ చేతుల్లో లేదు. ఎప్పుడో నేను వారిని సంహరించాను. నీవు నిమిత్తమాత్రుడవే!

ఈ లోకంలో నేను, నాది, నా వల్ల అనే మానవులందరూ ఆ మాయ నుండి తప్పించుకోలేరనేదీ మనందరికీ పాఠం. అందుకే 'గీతార్థసారమిచ్చి గీతలెన్నో మార్చేడే' అంటూ కృష్ణలీలలను కీర్తించాడో సినీ కవి. తన సృష్టిలో నిండివున్న మాయ నుండి తప్పించే ప్రయత్నం చేసి తనలో లయించే అవకాశమందించిన ఓ ఆర్ద్రహృదయం కృష్ణపరమాత్మ గీతా పాఠంలో కానవస్తుంది.

అయితే అర్జునుడు తన స్థితిని త్వరలోనే అర్థం చేసుకోగలిగాడు. 'క్షుద్ర హృదయ దౌర్బల్యం' అంటూ తన సమస్యను తన జీవనసారథి ముందుంచనూ గలిగాడు. మరి ఈ హృదయ దౌర్బల్యం అజ్ఞానం నుండి జనించినదనలేము. జీవన సమర తీవ్రతను ముందే చవిచూసిన అనుభవజ్ఞుడు, శ్రీకృష్ణునికి ప్రియ సఖుడూ, శత్రువులకు అరివీర భయంకరుడు సవ్యసాచి. కనుక లోకమాయ అతణ్ణి చుట్టుముట్టిందనుకోవాలి.

అర్జునుని ఆనాటి స్థితి నుండి మానవులు నేర్చుకోవాల్సిన పాఠమొక్కటే. అంతిమ సోపానమైన ఆత్మజ్ఞానప్రాప్తి లభించేదాకా జీవన ప్రస్థానం సురక్షితం కాదు. ఎప్పుడైనా మాయమోహాలు మనల్ని ఆక్రమించుకునే ప్రమాదం పొంచి ఉన్నది. భగవంతుని అంటే అవతార పురుషుని, లేదా సద్గురుని, సామీప్యం ప్రాప్తించినా సాయుజ్యమే ఈ మోహమాయ నుండి సంపూర్ణ విముక్తి నివ్వగలుగుతుంది.

అర్జునుని క్రమ్ముకున్న మాయను శ్రీకృష్ణ పరమాత్ముడు నశింప చేసిన విధానం అమోఘమైనది. శ్రీమద్భగవద్గీతలోని పదునెనిమిది అధ్యాయాలలో ముఖ్యమైన సిద్ధాంతాలుగా పేర్కొనదగ్గవి కర్మ, భక్తి, జ్ఞానయోగములు. గీతను ఈ మూడు షట్కాలుగాను విభజించటం జరిగింది. అర్జునుడు యుద్ధం వలన కలిగే పరిణామాల పట్ల ఆందోళన ప్రకటించాడు.

అంటే - కర్మఫలితంపై చింతన ఉన్నది అందుకే దాన్ని వదిలేసి నిష్కామకర్మగా, కర్తవ్య నిర్వహణగా, క్షత్రియ ధర్మమైన యుద్ధాన్ని చేయమన్నాడు. కర్మయోగ మార్గాన్ని విపులంగా విశదపరిచాడు :

**కర్మణ్యేవాధికారస్తే మా ఫలేషు కదాచన**
**మా కర్మఫల హేతుర్భూః మాతే సంగోస్త్వ కర్మణి.**

రాజ్యభోగాల కోసం, తన స్వార్థం కోసం యుద్ధం చేయలేనన్న వాడిని తనపై భక్తితో కర్మాచరణ చేయమన్నాడు. చేసే ప్రతి కర్మనూ, దాని ఫలితాన్నీ తనకు అర్పించమంటూ శరణాగత భకితత్త్వాన్ని బోధించాడు.

**యేతు సర్వాణికర్మాణి మయి సన్న్యస్య మత్పరాః**
**అనన్యేవ యోగేన మాం ధ్యాయంత ఉపాసతే**
**తేషామహం సముద్ధర్తా మృత్యు సంసార సాగరాత్**
**భవామి న చిరాత్పార్థ! మయ్యావేశిత చేతసామ్.**

తన బంధువులను తాను చంపుతున్నాననుకున్న అర్జునుని కర్తకృత్య భావన నశించేలా ప్రళయకాల విశ్వరూప దర్శన భాగ్యం కలుగజేసి ఈ సృష్టి అంతటికీ తానే లయకారకుడననే ప్రత్యక్ష జ్ఞానం ప్రసాదించాడు.

తన చేతుల్లో పనిముట్టుగా 'నిమిత్త మాత్రం భవ సవ్యసాచిన్' అన్నాడు. జ్ఞానోపదేశం గావించాడు.

ఈ జ్ఞానం తనను చేరే యోగమార్గమని తెలిపాడు.

**ఈశ్వర స్సర్వభూతానాం హృద్దేశేర్జున! తిష్ఠతి**
**భ్రామయన్సర్వ భూతాని యంత్రా రూఢాని మాయయా.**
**తన ప్రియ సఖుడైన అర్జునుని మాధ్యమంగా చేసుకుని-**
**"సర్వధర్మాన్ పరిత్యజ మామేకం శరణం వ్రజ**
**అహం త్వా సర్వ పాపేభ్యో మోక్షయష్యామి మా శుచః"**
**అంటూ మానవాళికి మార్గదర్శనం చేయగా-**
**"నష్టోమోహః స్మృతిర్లబ్ధా త్వత్ప్ర సాధన్మయాచ్యుత**
**స్థితో-స్మి గతసన్దేహః కరిష్యే వచనం తవ".**

- అని శ్రీకృష్ణపరమాత్ముని ముఖపద్మం నుండి వెలువడిన ఈ సందేహ నివారిణీ ఔషధమును సేవించిన ఆనందంతో అర్జునుడు పలికాడు.

మోహనాశిని అయిన ఈ గీతా భగవతిని ఆశ్రయించి ఆ పరమానంద వార్నిధిలో మనం తేలియాడుదాం.

**"గీతా రక్షతి రక్షితః".**

ధర రూ. 200/- మాత్రమే

## ఫెంగ్‌షూయ్ అదృష్ట నాణాలు

Fengshui Lucky Coins



ఫెంగ్‌షూయ్ అదృష్ట నాణం సాధారణ నాణం వలె గుండ్రంగా వలయాకారంలో ఉండి మధ్యలో రంధ్రంతో ఉంటుంది. మధ్య రంధ్రం భూశక్తిని, నాణం యొక్క వలయం స్వర్గశక్తిని సూచిస్తుండగా ఆ నాణానికి కట్టబడియున్న ఎర్రరిబ్బన్ మానవశక్తిని సూచిస్తుంది. అంటే మానవ, స్వర్గ మరియు భూ శక్తులను ఐక్యం చేసి ఆ రెండు ప్రాంతాలందుగల సంపదను ఆకర్షించే అయస్కాంతంగా పనిచేస్తుంది ఫెంగ్‌షూయ్ అదృష్ట నాణాలు. ఈ నాణాలను బిల్‌బుక్, ఆర్డర్ బుక్, బ్యాంక్ పాస్‌బుక్, లాకర్, బీర్వా, గల్లాపెట్టె, కంప్యూటర్, బ్రీఫ్‌కేస్ మొదలైనవాటిల్లో ఉంచితే ఇక ఆ పెట్టిన చోట మనీ రొటేషన్ బాగుంటుంది అంటే ధనానికి కొరతే ఉండదు. మనీపర్సు, సూట్‌కేస్‌లో పెట్టుకుని మీతోపాటు నిరంతరం ఉంచుకుంటే ఎల్లవేళలా విజయం మీదే!

✍ మల్లంపల్లి రామలింగ శాస్త్రి

పై పవిత్ర వస్తువులు కావల్సినవారు మాకు ఫోన్ చేసి అడ్రస్ తెలియజేస్తే పూజ చేసి, పోస్టల్ ఖర్చులు మేమే భరించి వి.పి.పోస్ట్ ద్వారా పంపగలం. మీరు పోస్ట్‌మాన్‌కు పైన తెలిపిన అమౌంట్ మాత్రం కట్టి ప్యాకెట్ తీసుకోవచ్చు.

భక్తిటుడే పవిత్ర సామాగ్రి పరిశోధన నిలయం

Bakthitoday Pavithra Saamagri Parisodhana Nilayam

Balabharathi Nilayam, 49/21A, Rangarajapuram Main Road, Kodambakkam, Chennai - 600024

*T&C Apply

Ph. : 044-24837505, 09840259871

Visit : •www.bakthitoday.blogspot.com •www.indiamart.com/bakthitoday-pavithra

# మధుర మధురిమల వింజామర వీచిక సలలిత సంగీత సుధా - వింజమూరి అనసూయా మయూరి

ఆమె అనసూయ. పితామహులు వింజమూరి వారు నాటక కళావైదుష్యం కలవారు. మాతామహులు దేవులపల్లివారు ప్రకృతీ సందప ప్రాదుర్భావ సాహిత్యానికి పట్టం గట్టినవారు. ఈ రెండు రంగాల రంగతురంగాన్ని ఒంటబట్టించుకుని సలలిత జానపద సుధారసాన్ని అవసరమైనంత ప్రయాణంలో ఒంటిని బట్టించుకుని తెలుగింటి పెళ్ళి వేడుకలింటి నుంచీ భూగర్భమునీనే సస్యశ్యామల కోమల పైరుల వఱకూ పల్లవింపచేసిన, మందారమకరంద మాధుర్యములను నుప్పతిల్ల చేసిన మానసరోవర మానినీ హంస, ఎలమావి కోయిల, జానపదావసరాల వింజామర మయూరి అనుసూయ, రూపంలోనూ కీర్తనా సారస్యం పుణికిపుచ్చుకున్న దేవులపల్లివారి మేనకోడలు జానపద కీర్తనకు మేడలు కట్టింది.



నేను మద్రాసు వచ్చిన క్రొత్తల్లో లలితజ్ఞానపద గమక సౌరభ స్వర యుగళమురు శ్రవణం చేయడమొక సభలోనూ, ఆకాశవాణి ద్వారాను జరిగింది. ఎవరు చెప్మా- ఇంతటి కోస్తాంధ్ర కోమల గళము కలవారెవరా - అనుకుంటూన్న సమయంలో సీతా అనసూయ లన్నాడో మిత్రుడు! ఈ గళమాధుర్య సంపద యెక్కణ్ణుంచీ వచ్చింది? తిరుపతి వేంకటకవులు - కొప్పరపు కవులు, పింగళి - కాటూరి వంటి జంటకవులు ఏకస్వరంగా కవితలు చెప్పడం, అవధానాలు చేయడం విన్నానుగానీ,- జంట గాయనిలుగా సినిమా సంగీత ఝరిని ప్రక్కకు తప్పించి, పక్కా జానపద గీతాలకూ, లలిత సంగీతానికి అంకితమైనవారిని చూడలేదు. వీరికేదో వంశాంకుర వారసత్వం కలిగి ఉండాలని అనుకుంటూండగా- మధుర మంజుల శుక పికములను సహితమూ రంజింపచేసే కవితలల్లిన దేవులపల్లి కృష్ణశాస్త్రిగారి మేనకోడళ్ళని ఆ మిత్రుడే చెప్పాడు.

ఓహో! మనసున మల్లెల మాల లూగడానికి మూలబీజం ఆయనన్నమాట!

మేనమామ అంకురాలు మేను వెన్ను దన్నగా చేసుకుంటాయనే సామ్యం ఊరక పుట్టలేదు.

అనసూయ స్వరంలో ఆమె సోదరి సీత గళం కలపడం జరిగింది. కొంత నింపాదిగా సీతస్వరం ఎలా కలిపిందో అలాగే ఆమె గళం తరువాత తరువాత వినిపించలేదు. ఒకసారి అనసూయను అమెరికాలోని ఓ సభలో కలుసుకోవడం, జానపదగీతాలను గురించి చర్చించుకుంటూ కాకినాడ అప్పలస్వామిగారి స్వరాలాపనను చర్చించుకోవడం జరిగింది. నాకు జానపదగీతాలపట్ల అభిరుచినీ, మా అమ్మగారు పాడే (ఆమె గాయని కాదు) ఊర్మిళాదేవి నిద్ర, కుశలవుల యుద్ధం, సీతమ్మపాటల గురించి ముచ్చటించుకోవడం జరిగింది. అమెరికాలోని వంగూరి చిట్టెన్ రాజుగారు అనసూయా దేవి రచించిన జానపద సంపుటి టీకా, వ్యాఖ్యల గ్రంథాన్ని చదవడం కూడా జరిగింది అందామె. స్త్రీల పాటలు, పెండ్లి పాటల్లోని రసరంజిత సారం గల వియ్యాలవారి పాటలను కూడా చదివాను. ఆమె గాయనియే కాదు, రచయిత్రి స్వరశిల్పి, పరిశోధకురాలు, తొమ్మిదిపదుల వయసులో కూడా తొణకకుండా తొట్రుపాటులేకుండా గీతాలాపనం చేయడం ఆమెకే చెల్లింది. ఆమె సంగీత దర్శకురాలు.

ఆ రోజుల్లో ప్రతియింటా హార్మోనియం ఉండేది. ప్రతీ ఆడపిల్లా హార్మోనియంపై సంగీత స్వరాలు జతులు నేర్చుకునేది. పెళ్ళిచూపులకు వచ్చినవారు, మీ అమ్మాయికి హార్మోనియంపై పాడడం వచ్చునా? అని అడిగేవారు. ఆ రోజుల్లో అదో సాంప్రదాయం.

అనసూయకు హార్మోనియం వాయించడం హార్మోనియంపై, స్వరకల్పన చేయడం కరతలామలకమైంది.

మేనమామ దేవులపల్లి కృష్ణశాస్త్రి గారి కీర్తనల కెన్నిటికో స్వరకల్పన చేసి పాడిన అనుభవం చాలా ఉన్నది. దేవుల పల్లి కృష్ణశాస్త్రిగారు రచించిన దేశభక్తి కీర్తన జయజయ జయ ప్రియభారత జనయిత్రీ దివ్యధాత్రి' అనే జాతీయగీతానికి స్వరకల్పన-గళ ఆలాపన రెండు అనసూయే చేసారు. దురదృష్టమేమంటే - ఆ పాట వ్రాసినది తెలుగు కవియైనందున యేమో జాతీయగీతంగా తగినంతగా ప్రసిద్ధి గొనలేదు. అనసూయ బాధల్లా- ఆ కీర్తనను ఠక్కున దేవులపల్లి కృష్ణశాస్త్రి గారి రచన అంటారు గానీ, బాణీ కట్టిపాడిన అనసూయగారి పేరు చెప్పరు. అలాగే రాయప్రోలు సుబ్బారావుగారి 'శ్రీలు పొంగిన జీవగడ్డ' కీర్తనకు, శ్రీశ్రీగారు రచించి ప్రసిద్ధిగొన్న 'మరో ప్రపంచం పిలిచింది' అన్న కీర్తనకే పెక్కు కృష్ణశాస్త్రి కీర్తనలకే పరిమితం కాకుండా మృణాల్‌సేన్‌గారు దర్శకత్వం వహించిన 'ఒక ఊరికథ'కూ, మరో కన్నడ చిత్రానికీ సంగీత దర్శకత్వం నెఱపి, సంగీత స్వరకల్పనలో ప్రత్యేకతను చూపారు. గురజాడవారి కీర్తనారత్నమైన పుత్తడిబొమ్మ పూర్ణమ్మకు అనసూయ స్వరకల్పన చేసారు.

కొండల నడుమా కొలనొకటున్నది కొలనుగట్టునా కోవెల లోపల, వెలసెను పుత్తడిబొమ్మా పూర్ణమ్మా' -గురజాడ వారి కీర్తనల్లో ఉత్తమోత్తమమైనది. ఎన్నో జన్మల పుణ్యముంటేగానీ, అలాటి రచనా, అలాటి రచనకూ సంగీత స్వరకల్పన చేయడం జరుగదు.



ఓ రెండు దశాబ్దముల పాటు అనసూయ, సోదరి సీతతో కలిసి ఇరువురి గానగళం యుగళంగా ప్రసిద్ధిగాంచింది. ఇరువురూ కలిసి యెన్నో సంగీత సభల్లో ఏకగళంగా ప్రసిద్ధిపొందారు. ఆకాశవాణిలో పాడారు. ప్రైవేటు రికార్డులుగా అప్పుడు గ్రామఫోనులు గ్రామగ్రామానా ప్రాచుర్యంలో ఉండేవి. నిజానికీ గాన కళాకారుల కది స్వర్ణయుగం. ఆకాశవాణి లలితగీతాల కెక్కువగా ప్రాచుర్యమిచ్చేది. గ్రామఫోను కంపెనీలు యెక్కువగా పద్య, నాటక, కళాకారులకు, లలిత సంగీత కళాకారులకూ అవకాశమిచ్చేది. ప్రముఖ జాతీయనాయకులు తీరుబడి చేసుకుని వీరి సభలకు విచ్చేసేవారు.

వింజమూరి సిస్టర్స్ అనసూయ, సీతల కలాటి అవకాశములు కలిగాయి. గాంధీ, నెహ్రూ, సర్వేపల్లి రాధాకృష్ణ, లాల్‌బహదూర్‌శాస్త్రి, ఇందిరాగాంధీ వంటి దేశనాయకుల సమక్షంలో పాడడం ఎత్తయిన శిఖరాగ్రం అధిరోహించినంత సంతోషం వింజమూరి సోదరీమణులకు దక్కింది. వింతలలోని వింత 1937 సం॥ములో ఏలూరు కాంగ్రెసు సభకు సుభాష్ చంద్రబోసు వస్తున్నారని తెలిసి- వారి మేనమామ దేవులపల్లి కృష్ణశాస్త్రిగారిచే 'ఆకాశము నొసట అరుణతార' అనే పాటను వ్రాయించుకుని, లలిత రాగసుధారసముగా స్వరమును కల్పించి, వాణివీణా ధ్వనముల పాడడమూ, నేతాజీ బోసు ఆటోగ్రాపు పొందడం వారి జీవితంలో మరపురాని మధుర మధురాతి సంఘటనం. 'మధురం మధురం మధురాధిపతే అఖిలం మధురం' అన్నట్లు ఆ రాజకీయ అతిరథ అపురూప శూరుడి ఆటోగ్రాఫును అపురూపంగా భద్రపరచుకున్నట్లు అనసూయయే ఏదోపత్రికకు నుడివినట్టు గుర్తు. కళాకారులిలాటి అపురూపపు సందర్భాలను భద్రంగా దాచుకుంటారు. రాజకీయ వాసనలు కలవారు మిఠాయిపొట్లాలకు కట్టిన కాగితంలా పారవేస్తారు. వారికి రాజకీయ చిహ్నము, నైసర్గికతలు అలాటివే!

జానపదం జనపదాలకే పరిమితం కాలేదు. అనసూయవంటి వివిధ భాషల కళాకారులు వాటినెంతో భద్రపరచుకున్నారు. 'అ' కార్యక్రమంలోగానీ మరే పూర్వోత్తర బాణీగల పుట్టినరోజు, పెళ్ళిరోజు వరి మొలక నాటినప్పట్నుంచీ, పంటనూర్చేరోజు వరకూ గల అసంఖ్యాక జానపదరవళ్ళునామె గళమున బంధించి కుక్షివరకూ నిక్షిప్తం చేసుకున్న అనసూయ నిండు నూటిరవై యేండ్లు జీవించాలి. ●

# మానవ జీవనవిధానంలోనే ధర్మార్థకామ మోక్షాలు నిబిడీకృతమయ్యాయి

- కె. మల్లికార్జున, బళ్ళారి

సంతోష సమయంలో సందర్భానుగత ధర్మాన్ని మమైకమయ్యేట్లు బోధించడం సనాతన ధర్మధ్యేయం. వివాహ సమయంలో ఉరకలు వేసే మనస్సుకు కళ్ళెం వేసే ధర్మబోధగా ధర్మేచ అర్థేచ కామేచ -నాతిచరామి- యని చెప్పిస్తారు. నేనీ సతిని తక్క కామాతరుణ్ణి కాను! అనరే ఏకపత్నీ ధర్మమును బోధిస్తారు. మానవజాతి పుడమి గర్భం నుంచి ఆవిర్భవించినప్పుడే వారి ఉనికికోసం నాలుగు ఆధారాలు ఉద్భవించాయి. అవే "ధర్మార్థ కామమోక్షాలు". ఈ భావన భావనంకు నాలుగుస్తంభాల్లాంటివి. ఇవి లేకుంటే ఈ భువన భావనం ఇప్పటిదాకా నిలిచి వుండేదికాదు. అందుకే ఈ భవనానికి మూలస్తంభాలు అని అంటారు.

విశ్వంతో అనాదికాలం నుంచి ఆధునిక కాలం దాకా ఏ వాఙ్మయంలోనైనా ఈ నాలుగు జీవనాధారాలు లేకుండా సాహిత్య సృష్టి జరగలేదంటే మానజీవన విధానంలో వీటి ప్రాధాన్యం ఎంత దృఢంగా వున్నదో గ్రహించవచ్చు.

భారతీయుల కుటుంబగాథ వ్యాసమహర్షి రచించిన మహాభారతం 'ధర్మార్థ కామమోక్షాలు' అనే నాల్గింటిని ఆధారంగా చేసుకొని నిర్మితమైనది. ధర్మార్థ కామమోక్షాల విషయంలో మహాభారతములో చెప్పిన విషయాలే ఈ లోకంలో కన్పిస్తున్నాయి.

ధర్మానికి నిర్వచనం చెప్పడం చాలా కష్టం. కానీ మహాభారతం ఒక్క మాటలో ధర్మం లక్షణాన్ని అరటిపండు ఒలిచి నోట్లో పెట్టినంత తేలికగా చెప్పింది "లోకంలో ఎవరైనా తమకు కీడు తలపెట్టినప్పుడు మనిషి తన మనస్సులో ఎంత బాధపడతాడో ఆ బాధను తలచుకొని, అలాంటి కీడును ఇతరులపట్ల తలపెట్టకుండా ఉండటమే ధర్మం. ఈ ధర్మమే అర్థకామాలకు మార్గదర్శకం.

అర్థం అంటే ధనం అని అర్థం. ధనసంపాదన ధర్మబద్ధమై ఉండాలి. కామం అంటే కోరిక అని అర్థం. కామం కూడా ధర్మానికి అనుగుణంగానే ఉండాలి. ధర్మబద్ధంగా ధనమును సంపాదించకపోతే, ఆ ధనం అంతా నశించిపోతుందని పెద్దలు చెబుతారు. అన్యాయంగా ధనమును గుట్టలుగుట్టలుగా పోగుచేసినవారు చరిత్రలో ఏమి అయ్యారు. నామరూపాలు లేకుండా కాలగర్భంలో కలిసిపోయారు. మహాచక్రవర్తుల్లో కాలగర్భంలో కలిసిపోయినట్లు చరిత్ర చెబుతుంది. చరిత్రను తలచుకుంటే ధర్మానికి కట్టుబడని వాళ్ళు ఎంత గొప్ప పదవుల్లో ఉన్నా, వాళ్ళు ఎందుకూ పనికిరాని నీచులే అని తేలింది.

ధనమును సంపాదించడం చాలా కష్టం. చెమటోడ్చి పనిచేయాలి. పనిలో నైపుణ్యాన్ని ప్రదర్శించాలి. ప్రతిభకు పదునుపెట్టాలి. అలా సంపాదించిన ధనమును సుఖజీవనానికీ, దానధర్మాలకూ వినియోగించాలి. ఈ రెండూ చేయకుంటే ఆ ధనం నశించిపోతుందని భర్తృహరి కవి చెప్పాడు. ధర్మమార్గంలో డబ్బును సంపాదించినప్పుడు అది యజమానికీ, కుటుంబానికీ శాంతి సౌఖ్యాలను పుష్కలంగా సమకూర్చుతుంది. కాబట్టి మనిషి న్యాయమార్గంలోనే ధనాన్ని సంపాదించాలి.

కామం కూడా ధర్మానికి అనుగుణంగానే ఉండాలనే విషయం చెప్పాము. కామం అందరూ మెచ్చే విధంగా ఉండాలి. బరితెగించిన అసభ్య ప్రవర్తన ఉండకూడదు. ధర్మాచరణలో సహాయం కోసమే వివాహం ద్వారా భార్యను చేపట్టాలి. సంతానం కోసమే ఆమెతో కలిసి కామ పురుషార్థాన్ని ఉపయోగించాలి. ఇదే ధర్మం. ఇదే నీతి ఇంతకన్నా మించిన ప్రయోజనం కామానికి ఏదీ లేదు.

యయాతి చరిత్రను చదివితే కామం ఎంత నిస్సారమైనదో తెలుస్తుంది. యయాతి చక్రవర్తి కొన్ని సంవత్సరములు తన అభినవ యౌవనంతో స్త్రీలతో శృంగార సౌఖ్యాలను అనుభవించి ముసలితనం వచ్చింది. ఆ ముసలితనం వచ్చిన తరువాత కూడా కామవాంఛ తీరకపోగా, తన నలుగురు కుమారులను వారి యౌవనాన్ని కోరాడు. కానీ చిన్న కుమారుడు మాత్రం తండ్రి కోరికను అనుసరించి తన యౌవనాన్ని తండ్రికి ఇచ్చాడు. చిరకాలం శృంగార క్రీడలు సలిపి చివరికి జ్ఞానోదయమై ఇలా అంటాడు. కామం సుఖపడితే తగ్గదు. సుఖపడుతున్న కొద్దీ పెరుగుతూనే వుంటుంది. మండుతున్న నిప్పులో నెయ్యి వేస్తే ఏమవుతుంది? ఆ నిప్పు ఇంకా పెరుగుతుంది. ఈ కామవాంఛ కూడా అలాంటిదే. యయాతి చక్రవర్తి చెప్పిన మాటలు అందరికీ కనువిప్పు కలగాలి. చరిత్రను పరిశీలిస్తే కామాన్ని కోరిన కీచకుడు, రావణాసురుడు కామానికి బలయ్యారు. కామానికీ, క్రోధానికి అహంకారానికీ అసూయ అసహనాలకూ ధనాశకూ మోహితుడైనవాడు తన చరమదశను తానే తెచ్చుకున్నవాడవుతాడు. నడిమంత్రపు సిరి నడివయసు మోహమూ అరిష్టాలను కొని వస్తుంది. వీటిని అదుపులో పెట్టకలిగినవారు అరిషడ్వర్గాలతో ఆనందమయ జీవితం గడుపుతాడు. ●

## విడిపోతామని కలహాల కాపురంతో కలిసిననాడే అనుకున్నాను

మనమిలా విడిపోతామని
ఎవడూ అనుకోలేదు! కానీ
నేను అనుకున్నాను - దేశాన్ని
విడగొట్టిన పాపం ఊరికే పోతుందా?
తెలుగువాడెపుడూ కలిసి ఉండడు
ఉమ్మడి కుటుంబాల విచ్ఛిన్నమైన
అలనాడే గ్రహించాను! భాషపై
వాడికెపుడూ అభిమానం లేదు!
కాంగ్రెసుకు 125 ఏళ్ళంటే
నవ్విపోదురు! ఇందిరాగాంధీ
నాడే - అసలు కాంగ్రెసు- కుద్వాసన చెప్పారు!
ఇప్పుడున్నది కాంగ్రెసు 'ఐ'
'ఉయ్' కాదని తెలుసుకోరా!
త్లవట దద్దమ్మా. ఆత్మగౌరవం లేనివాడా-
యని అనాలంటే సభ్యత అడ్డుపడుతుంది! - గోటేటి

కూడు గూడు యనుచు- రెండు లేకుండ పోయావేటి నరుడా!
అయిదేళ్ల కొకసారి ఐదవతనమిస్తా
నంటారు - మగడెక్కడున్నాడే మగువా?
అందరు మగోళ్ళు ఆడోళ్లు అయ్యారు
అసలు ఆడోళ్ల స్థానం ఏడుంది మగువా?
ఊడిగం తక్క పాలించెట మెరుగని
మగవాడు మగవాడా మగువా?
పాడిగట్టేవరకు ఆడది పాపిష్టి జీవితము నరుడా!
గూడు గూడంటే గూడు లేకపోయె-
కూడుగూడూ లేని ఎముకల గూడూ నీది నరుడా!
తెగువ ఎ (దు)గువా లేని నికృష్ట జీవితమె నరుడా!
భాష ఊసులేని భాషా రాష్ట్రమేలనే నరుడా!
రెండు మెండయినా కాని, నీ కొరిగిన దేమున్నది నరుడా!
ఏటికి బాధపడతావు కాటిలోచోటుందా లేదో చూసుకో నరుడా?
నరుడా నరుడా నీవు పరుడవే నరుడా?
భాష రోసినవాడి బ్రతుకు బ్రతుకే కాదు నరుడా?
భాషపోయె, ఘోష లొచ్చేసాయె 'ఏ భాషయని' చెప్పకొందువురా నరుడా!
నరుడా నరుడా నీవు పరుడవేరా నరుడా?
భాష కొనగాని ఘోష పెట్టేవారి భాష నీ కబ్బదు నరుడా?
నోరు అదుపులో పెట్టుకోనిచో- నీకు నీరు అందదు నీడ ఉండదు నారువేయలేవు నోరెండిపోవు- అన్నిటికీ 'నో, నో' లేరా! ఎస్లు లెస్సులవుతాయి చూడరా నరుడా! చోదించి మంచిన చేదించుకో! చేదుకో సౌభాగ్యం చెండాడు అభాగ్యం, అయోగ్యం, అసమానతల్ను చేధించు.
మనసైవ కృతం పాపమ్! న శరీరకృతమ్ కృతమ్! అన్న సూక్తి అనుసారం చెప్పాలంటే మనస్సు అనేది పాపం చేయిస్తుంది- శరీరం ఏ పాపమూ తానుగా చేయదు.

# నేటికి ఏనాటికీ అగ్రశ్రేణివారే ఆరోజున నాగయ్యగారు మేటి హీరో



నటుడిగా ఎన్టీఆర్ తొలిచిత్రం 'మనదేశం'. అంటే ఎన్టీఆర్ నటజీవితానికి ఇది తొలి ప్రవేశచిత్రం. కాలేజ్‌లో నాగమ్మ వేషం వేసి 'కవిసమ్రాట్' విశ్వనాథ సత్యనారాయణ ప్రశంసలు పొందినప్పుడు కూడా ఎన్టీఆర్ తనకు సినిమాల్లో రాజయోగం పట్టనుందని కలనైనా కనలేదు. అంతా యాదృచ్ఛికంగా జరిగిపోయింది. విజయవాడ దుర్గాకళామందిర్‌లో ఎన్టీఆర్ వేసిన నాటకం చూసి ఎల్వీ ప్రసాద్ ముగ్ధులైపోయారు. సినిమాలకు పనికొస్తాడనుకుని ఫోటో టెస్ట్‌చేశారు. ఆ తర్వాత మద్రాసు పిలిపించి కొన్ని టెస్ట్‌లు చేసి 'ప్రస్తుతానికి సినిమాలేదు. తర్వాత కబురు పంపుతాం' అన్నారు. ఆ తర్వాత ఎన్టీఆర్ సబ్‌రిజిస్ట్రార్‌గా ఉద్యోగంలో చేరిపోయారు. ఎల్వీప్రసాద్ దగ్గర ఎన్టీఆర్ ఫోటోలు చూసిన బి.ఏ.సుబ్బారావు మద్రాసు రమ్మని కబురు పంపి 'పల్లెటూరిపిల్ల'లో హీరో అవకాశమిచ్చారు బి.ఎ. సుబ్బారావు. అయితే ఎల్వీప్రసాద్‌కి చిన్న సందేహం కలిగింది. 'మొదట హీరోగా ఎందుకు? ముందు 'మనదేశం'లో చిన్న వేషం వేయిద్దాం' అన్నారాయన. 'మీరిస్తే ఇవ్వండి, నా అభిప్రాయం మాత్రం మారదు' అని కరాఖండీగా చెప్పేశారు బి.ఎ. సుబ్బారావు. 'మనదేశం'లో ఎన్టీఆర్‌కు బ్రిటిష్‌వారి దగ్గర పనిచేసే పోలీసాఫీసర్ పాత్ర ఇచ్చారు. 'ఇంత చిన్న కానిస్టేబుల్ ఉద్యోగం నుంచి ఈ స్థాయికి ఎదిగాను.' అని వేలు చూపిస్తూ ఎన్టీఆర్ తొలి డైలాగ్ చెప్పారు. ఓ సన్నివేశంలో లాఠీఛార్జ్ చేయాలి. ఆ సన్నివేశంలో లీనమైపోయి వారందర్నీ నిజంగానే చితకబాదేశారు. అందులో హీరోగా నటించిన సీహెచ్ నారాయణరావు భవిష్యత్తు ముందే తెలిసినట్టుగా 'మీది మంచి కంఠం. మంచి రూపం. ఇలాంటి అందమైన హీరోలు రావాలి. మీరు తప్పకుండా మంచి హీరో పాత్రలు ధరిస్తారు" అని ఆశీర్వదించారు. నిజంగానే ఎన్టీఆర్ తెలుగు సినిమాల్లో హీరోపాత్రకు ఓ కొత్త డైనమిజ హీరోగా చరిత్ర పురుషుడిగా నిలిచిపోయారు. 1949 నవంబర్ 24న విడుదలైన 'మనదేశం' 4 లక్షల రూపాయల వ్యయంతో తయారైంది. ఈ చిత్రానికి ఎన్టీఆర్ అందుకున్న పారితోషికం వెయ్యి నూటపదహార్లు. ఎం.ఆర్.ఎ. ప్రొడక్షన్స్ పతాకంపై కృష్ణవేణి ఈ చిత్రాన్ని నిర్మించారు. అప్పటిలోనే లక్షరూపాయల పారితోషికం తీసుకున్న నాగయ్య గారి ఆశీస్సులందుకున్నార్ ఎన్టీయార్!


*Lovely Stay at Holy Tirupathi* *The Gateway of Lord Balaji*

**HOTEL MAYURA**

**204, 209, T.P. Area, Tirupati - 517 501 (A.P.)**
**(Opposite Bus Station)**
**Phone : 0877-2225925, 2225251, Fax : 0877-2225911**
**e-mail : mayurahotels.yahoo.co.in, Grams : "MAYURA"**


## అభినందన లేఖ!


**పూజ్యులు, గౌరవనీయులు శ్రీ గోటేటి శ్రీరామారావు గార్కి నమస్సుమాంజలి,**
**శ్రీ రామారావుగారూ!**

పవిత్రమైన హిందూ ధర్మం, సంస్కృతి, కళల పరిరక్షణ కోసం మీరు చేస్తున్న అవిరళ కృషి గురించి ప్రముఖాంధ్ర పాఠకలోకానికే గాక, యావత్ప్రపంచంలోని తెలుగువారందరికి తెలుసునని నేను ప్రత్యేకముగా తెలుపవలసిన పనిలేదు.

సంప్రదాయ పద్యనాటక కళాకారునిగా మీ ఆశీస్సులు అభినందనలు పుష్క లంగా అందుకున్న అదృష్టశాలిని నేను. మీరు వాత్సలపూరితంగా నాపై కురిపిస్తున్న ప్రేమానురాగాలు నన్ను పులకింపజేస్తాయి. ప్రముఖాంధ్ర పత్రిక ద్వారా చెబుతున్న విషయాలు ఎంతో స్ఫూర్తిదాయకంగా విజ్ఞానదాయకంగా ఉంటాయి. మహాపురుషుల జీవిత విశేషాలు, పురాణగాథలు, ఆధ్యాత్మిక, భక్తి విషయాలు ప్రముఖాంధ్ర పత్రిక ద్వారా అందించి హిందూ ధర్మాన్ని సంస్కృతిని పరిరక్షిస్తున్న పవిత్రసేవామూర్తి మీరు. మీరు నిండునూరేళ్ళు ఆయురారోగ్య ఐశ్వర్యాలతో వర్థిల్లాలని యీ జన్మదిన శుభవేళ ఏడుకొండలస్వామిని వేడుకుంటున్నాయి.

**మీ గుమ్మడి గోపాలకృష్ణ**

**సత్ ప్రేమకు నమస్తే!**



కవిసార్వభౌమా గోటేటి శ్రీరామా! అందుకోవయ్యా మా ప్రణామాలు! ప్రతి నెలా మీ పత్రిక అందచందాలతో చూచి మురిసిపోతూ ఎందరో మహానుభావు లను ఎన్నో సూక్తులను చూచి ఆనందిస్తున్నాము. ప్రస్తుత పరిస్థితులలో తెలుగు అనే పదానికి (లు) కొసన, (గు) మధ్యన వస్తున్న టయంలో మీ తెలుగు పత్రిక మనదేశమే గాకుండా అన్ని దేశాలకు అందిస్తున్నందుకు మీ రుణం ఎలా తీర్చాలో తెలియదు. మీకు 82 సంవత్సరములు వచ్చిన సందర్భంలో మీరు, మీ కుటుంబ సభ్యులు ఆయుర్ ఆరోగ్య సిరిసంపదలతో వర్థిల్లాలని ఆ రక్షకుని ప్రార్థిస్తూ, ఇరుసున కందనె బెట్టక పరమేశుని బండియైనా బోదు సుమతీ అన్నట్లు మీరు అడుగకపోయిననూ, నా చిరుకానుక స్వీకరించగలరని ఆశిస్తున్నాను. ఎన్నో లక్షలమంది తెలుగువారి అభిమానంతో మీరు నూరు సంవత్సరములు జీవితం గడపటం, తథ్యము, సాధ్యముగా భావిస్తూ మరిమరి నమస్కారములు.

మీ శిష్యులు **సి.హెచ్. రామమూర్తి**, చెన్నై



# శ్రీ భగవద్గీతా మకరందం!

శ్రీ విద్యాప్రకాశానందగిరి స్వాములవారు



86

## పద్నాలుగవ అధ్యాయము - గుణత్రయ విభాగయోగము

**19. నాన్యం గుణేభ్యః కర్తారం యదా ద్రష్టాఽనుపశ్యతి**
**గుణేభ్యశ్చ పరం వేత్తి మద్భావంసోఽధిగచ్ఛతి**

**వ్యాఖ్య :-** ఈ శ్లోకము, రాబోవు శ్లోకము చాలాముఖ్యములైనవి. విచారణాపరులగు సాధకులీభావములను, మఱల మఱల జ్ఞాపకమునకు తెచ్చుకొనవలెను. ఏలయనిన సంసారబంధవిముక్తికి పరమాత్మస్వరూపప్రాప్తికి (మోక్షమునకు) రాజబాట యిచట తెలుపబడినది. జీవుడుచేయు సమస్త కర్మములకు త్రిగుణములే కర్త. అనగా త్రిగు ణాత్మకమగు మనస్సే కర్త. ఆ త్రిగుణములే, ఆ మనస్సే దేహేంద్రియాదులచే కర్మలను చేయించుచున్నది. బంధమునొందునది ఆ మనస్సే; మొక్షమునొందునదియు అదియే. కర్త, భోక్త దానికంటె వేఱుగనెవడును లేడు. ఆత్మమాత్రము సాక్షిగ వర్తించుచున్నది.

కావున వివేకముచే జీవుడు తాను వాస్తవముగా గుణములకంటె వేఱుగా నున్నాడనియు, గుణములకు, దేహేంద్రియాదులకు సాక్షియగు ఆత్మయే తాననియు, కావున ఆయా కర్మలకు తాను కర్తకాదనియు ఎపుడు తెలిసికొనునో, అపుడే యాతడు ద్రష్టగ, దృగ్రూపుడుగ శేషించి పరమాత్మరూపమునే పొందుచున్నాడని యిట వచింపబడినది. కనుకనే ముందు 'ద్రష్ట' కావలెనని ఉద్బోధించుటకు కారణము. 'ఓ జీవుడా! నీవు దృశ్యరూపములగు త్రిగుణములతో మనస్సుతో, దేహేంద్రియములతో ఐక్యముకాకుము. వానికి సాక్షియందు ద్రష్టవు కమ్ము' అని భగవానుడు కరుణతో బోధించుచున్నారు.

ఈ జగన్నాటకమందు మనస్సే, త్రిగుణములే కర్త. తాను నాటకమందు దీపమువలె వాని యన్ని క్రియలకు సాక్షియై వర్తించుచున్నాడు. తాను గుణములకు పరుడై వెలయుచున్నాడు. 'సినిమా' యందు అధిష్టానమగు తెరగుడ్డవలె అన్నిటికిని ఆధారభూతుడై, సుఖదుఃఖములకు పరుడై, నిర్లేపముగా విలసిల్లుచున్నాడు. ఇదియే పరమసత్యము. ప్రపంచములోనే సమస్తదుఃఖములకు కారణము ఈగుతాదాత్మ్యమే. అనగా జీవుడు గుణములతో, మనస్సుతో, దేహముతో నైక్యమై, 'నేను చేయుచున్నాను, నేను పుట్టుచున్నాను, నేను చచ్చుచున్నాను' ఇత్యాది రూపమున కర్తృత్వము గలిగియుండుచున్నాడు. బంధమునకు కారణ మీ కర్తృత్వమే అయియున్నది. దానిని వదలగొట్టిన మఱుక్షణమే జీవుడు భగవత్- స్వరూపమును బొందుచున్నాడని శ్రీకృష్ణపరమాత్మ పలుకుచున్నారు.

'మద్భావం సోఽధిగచ్ఛతి'- అని తెలిపినందువలన, ఏ జీవుడు క్రియలన్నిటికిని గుణములే కర్తయనియు తాను వాస్తవముగ ఆ గుణములకంటె వేఱుగనున్నాడనియు తెలిసికొనునో అతడు ఎవడైనను ఏ జాతికి జెందినప్పటికిని, స్త్రీయైనను, పురుషుడైనను ఆ క్షణముననే భగవానుని స్వరూపమును తప్పక బొందగలడని స్పష్టమగుచున్నది. కావున జీవుడు శివుడగుటకు, నరుడు నారాయణుని స్థితిని జెందుటకు జనుడు జనార్ధనుడగుటకు ఇది చక్కటి ఉపాయము మోక్షమున కిదియే చక్కని బాట; ఇక జీవుడు తాను అల్పుడని, దుర్బలుడని తలంపక తాను వాస్తవముగ నిరంజనుడని, మనస్సాక్షియని, గుణాతీతుడని, సాక్షాత్ భగవత్స్వరూపుడేయని నిశ్చయించి, ధర్మ్మర్యోపేతుడై అట్టి వివేకమును బడయుటకు యత్నము గావింపవలెను.

'అధిగచ్ఛతి'-- అను పదముచే బ్రహ్మైక్యమును అట్టివాడు తప్పక పొందగలడని భగవానుడు నొక్కి చెప్పినట్లైనది. కావున ముముక్షువులు భగవద్వాక్యమునందు విశ్వాసము గలిగి, పిరికితనమును పారద్రోలి, త్రిగుణములను తెగద్రుంచి గుణాతీ పరామత్మరూపులై వెలయవలెను.

'పశ్యతి' అని చెప్పక 'అనుపశ్యతి'- అని చెప్పుటవలన - 'తానుకర్త కాద'ను ఈ భావమును మఱల మఱల చింతనజేసి దృఢపఱచుకొనవలెనని భావము.

అయితే భగవానుడు తెలిపిన ఈ సత్యములను బహుజాగ్రతగ అర్ధము చేసికొనవలసియుండును. ఏలయనిన కొందఱు అవివేకులు 'ఇంద్రియములు ఏమిచేసినను, ఏమి అనుభవించినను నాకేమియు సంబంధములేదు' అను ఈ వాక్యమును విపరీతముగ అర్ధముచేసికొని ఇంద్రియములచే నిషిద్ధకార్యములకు గడంగి దుఃఖరూప సంసార అఖాతములో పడిపోవుచున్నారు. అట్టి శుష్కవేదాంతుల వచనముల నెవరును విశ్వసింపరాదు. తమోగుణ, రజోగుణములను దాటినవాడు, లేక తనను, వానికంటె వేఱుగ దలంచువాడు మఱల తద్గుణసంబంధములైన నీచకార్యములం దెన్నటికిని ప్రవృత్తుడుకాడని ముమ్మాటికిని ఎఱుగవలెను.

**20. గుణానేతానతీత్యత్రీ న్దేహీ దేహసముద్భవాన్**
**జన్మమృత్యుజరాదుఃఖై ర్విముక్తోఽ మృతమశ్నుతే.**

**వ్యాఖ్య :-** 'గుణాన్' అని చెప్పినందువలన, రజ్తమములతోబాటు సత్త్వ గుణమును గూడదాటి నిర్గుణ పరమాత్మను జేరవలనని భావము. అయితే మొట్టమొదట తమోగుణమును పారద్రోలి సత్త్వగుణమును బాగుగ అభ్యసించవలెను. ఆ పిదప నిస్సంకల్పాత్మస్థితియం దా సత్త్వగుణము దానియంతట నదియే అతిక్రమింపబడగలదు.

గుణములవలన కలుగు గొప్ప అపకారమేదియో, అవి తొలగినందువలన కలుగు గొప్ప ఉపకారమేదియో ఈ శ్లోకమునందు తెలుపబడినది. 'దేహసముద్భవాన్' దేహములను సృష్టించుటయే వానివలన గలుగు దారుణమగు అపకారము. వాని వలన జీవుడు జననమరణరూపమగు ఈ సంసార చక్రమునుండి తప్పించుకొన జాలడు. ఒక దేహము పోయిన మఱియొక దేహము వచ్చుచుండును. ఇప్పటికి ఎన్నియో కోట్లకొలది జన్మలు, శరీరములు, ఆ త్రిగుణరూప బీజమునుండియే, మూలమునుండియే ఉద్భవించినవి. ఆ మూలము విచ్ఛిన్నముకానిచో ఇంకను ఎన్నియో అగణితములైన జన్మలు రాగలవు.

అయితే జన్మవచ్చిన నష్టమేమి? యని ప్రశ్నించవచ్చును. ఆ నష్టమేమియో భగవానుడే ఈ శ్లోకమందు తెలియజేసిరి. ముసలితనము, రోగము, చావు దుఃఖములు మొదలగు ఆపత్తులన్నియు శరీరోద్భవము వలననే జీవునకు కలుగుచున్నవి. కాబట్టి అసలు శరీరమే రాకుండ, అనగా జన్మలేకుండ చేసికొనుటయే ఉత్తమము. అట్టి జన్మరాహిత్యమో గుణములను దాటినపుడే కలుగగలదని ఇచట స్పష్టముగ చెప్ప వేయబడినది. కాబట్టి ముముక్షువు తన సత్ప్రయత్నములచే తమో గుణమును, రజోగుణమును తెగద్రుంచి, సత్త్వ గుణమును దాటివైచి శాశ్వత కైవల్యపదవి నొందవలయును. అయ్యది మరణరహితస్థితి. గనుకనే దానిని 'అమృతము' అని భగవాను డిచట పేర్కొనిరి.

'ముక్తః' అని చెప్పక 'విముక్తః' అని చెప్పుటచే త్రిగుణములను దాటినవాడు జననమరణబంధమునుండి పూర్తిగ విముక్తుడునని భావము.

(తరువాయి వచ్చే సంచికలో)







# ఇతిహాసపరంగా యమున నదీమతల్లికో ప్రత్యేక ఉన్నది! చలనచిత్ర నటీమణుల్లో 'జమున' పాత్రకో ప్రత్యేకత ఉన్నది!!

దక్షిణాది చలనచిత్ర తారలరంగంలో జమున సంతరించుకున్న ప్రత్యేకస్థానం మరెవ్వరీరికీ లేదని చెప్పగలను. ఆత్మగౌరవానికి అణుమాత్రమైనా లోటురాకుండగ వ్యక్తిత్వాన్ని కాపాడుకున్న నటీమణుల్లో కృతజ్ఞతకు మారుపేరు జమున. ముందుగా రెండు మూడు నెలల క్రితం వెలువడిన డా॥ రాజారావుగారి వ్యాసంలో వ్రాసాను గనుక, చర్వితచరణంగా తిరిగి చెప్ప పనిలేదు. ఆమె శృంగార పాత్రలను ధరించినప్పటికినీ ఆవగింజంత అశ్లీలత కనిపించకుండా పాత్రపోషణ చేసిన నటీరమణి. నిర్మాతలు దర్శకులు కూడా ఆమె నిపుణతను గుర్తించారు. 'ఉషా పరిణయం' చిత్రాన్ని నిర్మించాలనుకున్నపుడు కడారు నాగభూషణంగారు – కూచిపూడి నృత్యనాటకాన్ని ఆమె పాత్రకోసం వాణీమహల్‌లో ప్రత్యేకంగా ప్రదర్శింపచేసారు.

మేటిహీరోలు అక్కినేని, ఎన్టీయార్‌లు ఆమెతో విభేదించినపుడు కూడా జమున మనోధైర్యం సడలలేదు. ధైర్య స్థైర్యాలీ హంపి కన్నెకు పుట్టుకతోనే అలవడ్డాయేమోననిపిస్తున్నది. 'మూగమనసులు' చిత్రంలో అక్కినేని నాగేశ్వరరావు, సావిత్రిలు ప్రధాన పాత్రల్లో నాయకానాయికలైనప్పటికినీ 'గౌరి' పాత్రలో నటించిన జమున తన చలాకీతనం భాసించింది. గోదావరి ప్రాంతంలోని పదునారు వత్సరాల కన్నెపిల్లగా ప్రేక్షకుల మనసు దోచుకున్నది స్థానంవారి సత్యభామపాత్ర అప్పటి ప్రేక్షకజనుల్లో నాటుకుని ఉన్నప్పటికినీ శ్రీకృష్ణ తులాభారంలో 'మీరజారగలడా నా ఆనతి సత్యాపతి అన్న సన్నివేశాన్ని కడుచక్కగా ప్రదర్శించింది. ఇలా చెప్పాలంటే ఏ చిత్రానికా చిత్రపాత్ర పోషణలో తనదైన ప్రత్యేకతను చాటుకున్న నటీమణియని చెప్పడం ధర్మంగా భావిస్తున్నా. వారి తండ్రి శ్రీనివాసరావుగారికి నేనంటే ఎంత గౌరవమో వారి ప్రాణేశ్వరుడు రమణారావుగారికి నేనంటే ఎంతో గౌరవం. ఆ ఇరువురూ సంస్కారవంతులే! మంచి వరుణ్ణి యెంచి, దగ్గరుండీ వివాహం చేయించిన నిర్మాత డి.యల్. నారాయణను నేను ప్రత్యేకంగా ప్రస్తావించకపోతే ఈ వ్యాసానికి అన్యాయం చేసినవాణ్ణవుతాను. తారగా, సితారగా నటిగా, నటీమణిగా, సామాజిక సేవాకార్యకర్తగా రాణించగలదని తిరుమల ఆర్యవైశ్య సత్రంలో అత్యంత శుభప్రదంగా, శోభానీయంగా జరిగిన ఆమె వివాహం నాడే గ్రహించాను. వెంకటేశ్వరాలయం, ఆనందనిలయంలోని కౌసల్యా సుప్రజా రాముడు, జనం కిటకిటకటల్లేకుండా దర్శనమిచ్చాడంటే, కొండయివతల శిఖరం అభిమాన జనంతో చంద్రగిరివైపు కొరిగిపోయిందా అనుకున్నా– కానీ మంగాపురంలోని కళ్యాణ శ్రీనివాసుడీ జమునా – రమణుల కల్యాణం చూడడానికి కొండశిఖరాన్ని తనవైపు కొరిగింపచేసాడని, తరువాత భావించాను. ఏడుకొండలూ జమున అభిమానులతో నిండిపోయాయంటే– ఆమె నిండు నూటయిరవై ఏండ్లకూ సంకేతమేమో! జమునకు ఆదుర్తి వంశీ అవార్డు–వంశీ ఆర్టు థియేటర్స్ వారు వేంకటేశ్వరస్వామివారికి ప్రియతమమైన శనివారం ఏప్రిల్ 12న ప్రదానం చేశారని విని ఆనందకందితుణ్ణయ్యాను. వంశీవారు 'వంశీ – ఆదుర్తి' పేరుగా జమునా రమణారావుకు ప్రదానం చేయడం రమణీయమైన విషయం.

పద్మభూషణుడు, పదభూషణుడైన సి.నారాయణరెడ్డి చేతులమీదుగా ప్రతిష్టాత్మకమైన 'ఆదుర్తి' అవార్డును జమునకు ప్రదానం చేయడమెంతో శుభకరం.

చలనచిత్రరంగంలో తనకంటూ ఓ ప్రత్యేకస్థానం కల్పించుకున్న మహోన్నత దర్శకుడు ఆదుర్తి సుబ్బారావు. ఆయనకంటూ ఒక శకం ఏర్పడింది. 'హారతి' పత్రికలో కలం పట్టిన ఆదుర్తి 'అమరసందేశం' చిత్రంతో దర్శకశిఖరం అధిష్టించాడు. ఎంతో ఉన్నతికి చేరుకున్నాడు. ఔత్తరాహి చిత్రాలను నిర్మించి, దర్శక సామ్రాట్ అనిపించుకున్నాడు. ఎందరో నటవిరాట్టులను సృష్టి చేశాడు. కె. విశ్వనాథ్ వంటి ఉత్తమ దర్శకులను పరిచయం చేసిన ఖ్యాతి ఆదుర్తిది. అలాటి మంచి మనసుగల ఆదుర్తి పేరును మరువకుండా, ఆయన్ను చిరస్మణీయుణ్ణి చేయడంలో వంశీ ఆర్టు థియేటర్స్ స్థానం మరింత పెరిగింది. వంశీరామరాజు ఏ సత్కారం తలపెట్టినా – దాన్నొక సత్కార్యంగా, సమున్నతమైన అంకితభావంతో చేస్తాడు. ఆయనకు 'ప్రముఖాంధ్ర' శుభాకాంక్షలందచేస్తుంది.

జమున పదికాలములు (120) ఏండ్లు ఆయురారోగ్యంతో జీవించాలని దీవిస్తున్నాం. ఆమె గమనంలో పురోగామియైన జె.వి. రమణరావుకు కూడా శుభాశీస్సులందజేస్తున్నాం. **శతమానం భవతి!**



# ఏ భాషవారికీ ఆ భాష పేరున విష్ణువు వెలయలేదు! ఆంధ్రులకు మాత్రమే ఆంధ్రమహావిష్ణువు ఆలయమున్నది!!





తెలుగుజాతికి వన్నె తెచ్చిన శాతవాహనుల కాలానికి ముందే కృష్ణాజిల్లాలోని శ్రీకాకుళాన్ని రాజధానిగా చేసుకుని ఆంధ్ర మహావిష్ణువు అనే రాజు పరిపాలించాడని అంటారు. ఆలయంలోని మూర్తిని ఆంధ్రమహావిష్ణువు దేవుడూ అని కొలుస్తారు. ఆంధ్రభోజుడు శ్రీకృష్ణదేవ రాయులు ఇక్కడ బసచేసినప్పుడు విరూపాక్ష స్వామిగా ఇక్కడ వెలసిన మహావిష్ణువువు కలలో కనిపించి ఆముక్తమాల్యదని రాయమని ఆదేశించాడట. శ్రీరంగనాధుణ్ణి గోదాదేవి సేవించిన తీరు గురించి వర్ణించిన ఆ కావ్యం తమిళంలో ఎంతో ప్రసిద్ధిచెందింది. కాగా 13వ శతాబ్దంలో తూర్పు చాళుక్యరాజు ఒకటవ నరసింహుడు తన సేనాని అనంతభూపాలుణ్ణి కంచిపై దండయాత్రకు పంపినప్పుడు అతడు ఇక్కడ ఆది ఆంధ్ర మహావిష్ణువువు ఆలయాన్ని నిర్మించినట్టు మరో కథ ప్రచారంలో ఉంది. తెలుగువల్లభుడైన శ్రీకృష్ణదేవరాయులు ఆంధ్ర మహావిష్ణువును తరచుగా సందర్శించి అర్చనలు జరిపేవాడని చారిత్రక కథనం. నవబ్రహ్మలు విష్ణువువు గురించి ఇక్కడ తపస్సుచేసినట్టు పురాణకథనం. అగస్త్య మహాముని శ్రీకాకుళాన్ని సందర్శించినట్లు స్కాంద పురాణంలో ఉన్నది. అనంతభూపాలుడు కట్టించిన ఈ ఆలయంలో స్వామివారి విగ్రహం ఆరు అడుగులు ఎత్తున, కూర్చుని ఉన్న అమ్మవారి విగ్రహం నాలుగు అడుగుల ఎత్తున ఉన్నాయ్. ఆంధ్రమహావిష్ణువును అర్చించి పలువురు కవులు తమ గ్రంథాలను అంకితమిచ్చారు. అలనాటి శిల్పకళా నైపుణ్యానికి ఈ ఆలయం దర్పణం పడుతుంది. తెలుగు సంస్కృతికీ, నాగరికతకూ ప్రతీకగా సాక్షీభూతంగా ఈ ఆలయం ఉంది.

శ్రీకాకుళ ఆంధ్ర మహావిష్ణువు గురించి ఏభై రెండేళ్ల క్రితం తెలుగు చలనచిత్రంలో ఎన్‌టి రామారావు, ఎస్వీ రంగారావు, జమున నటించారు. ఆంధ్ర మహావిష్ణువుపై మహామంత్రి తిమ్మరసులో ఓ పాట ఉంది. తిమ్మరుసుకి శ్రీకృష్ణదేవరాయులు శిక్ష విధించినప్పుడు చరిత్ర ఎరుగని మహాపాతకం మా జాతికి పట్టిందా అన్నారు. ఆనాటి జీవనం స్ఫురింపజేశారు. తెలుగువల్లభునిగా పేరొందిన ఆంధ్ర మహావిష్ణువు దేశబాషలందు తెలుగులెస్స అని మొదటిసారి యీ ఆలయంలోనే నినదించాడు. తెలుగు భాషాభివృద్ధికి ఆయన, శాతవాహనులు ఎంతో కృషి చేశారు. తెలుగు భాష ప్రశస్తిని సహస్రాబ్దాల క్రితమే పద్యాలు, కావ్యాలు వెలయించారు. కృష్ణా జిల్లా ఘంటశాల మండలంలో ఉన్న శ్రీకాకుళానికి విజయవాడ, మచిలీపట్నం నంచి బస్సు సౌకర్యాలు ఉన్నాయి.

ఆంధ్రులు సాహితీ కళలను వెలయించడానికా! ఆంధ్రబోజుడైన శ్రీకృష్ణదేవరాయల్ను స్పందింపచేస్తూ తెలుగుభాషలో విష్ణుపరమైన 'ఆముక్తమాల్యద' కళ్యాణ భరితంగా వ్రాయింపచేయడానికి అన్నట్టు 'ఆంధ్రమహావిష్ణు ఆలయం' కృష్ణా నదీతీరమున ఉండడం తెలుగులు చేసుకున్న పూర్వపుణ్య ఫలం. శ్రీకాకుళ ఆంధ్రదేవా! అని అంత్యమకుటంతో శతకం కూడా ఉంది.

హంపీ విజయనగరమును రాజధానిగా చేసుకుని చంద్రగిరిని, తన విడిది కేంద్రముగా చేసుకుంటూ పలుమారులు 'తిరుమల'ను దర్శించిన శ్రీకృష్ణదేవరాయలు పలుమారులీ శ్రీకాకుళ ఆంధ్ర మహావిష్ణువును దర్శించి, రాత్రియకాముల నిక్కడే చేసినాడని ఎందరెరుగుదురు? శ్రీకాకుళం అంటే ఒరిస్సా సరిహద్దునున్న శ్రీకాకుళమే చాలా మంది అనుకుంటారు. శ్రీకాకుళ శతకం, ఆంధ్రనాయక శతకం వెలసిందని– చల్లపల్లి రాజావారు శ్రీకృష్ణదేవరాయులు వలె కవిజన హితైషుడని యెందరెరుగుదురు; రాజు సాహిత్యాభిమానుడు, సాహితీ సంపన్నుడుగా ఆ కాలంనాటి పాలకులుండేవారు. కవికి ఆదరణ ఎక్కువగా ఉండేది. ఆంధ్రరాష్ట్రం ఏర్పడక ఉమ్మడి మద్రాసు రాష్ట్రంగా ఉన్నపుడు పాఠ్యాంశాల్లో యిలాంటి శతక పద్య ప్రస్తావనం ఉండేది. అప్పటి నాయకుల్లో భాషాభిమానం కలవారుండేవారు. వారికి తెలుగు భాషా సౌరభంపై మక్కువ యెక్కువగా ఉండేది. కళలను, కవితలను పోషించే సాంప్రదాయం ఉండేది. శాతవాహన ప్రభువుల కవితా వైభవాన్నీ, శిల్పసమన్వితమైన ఆలయాలను సంరక్షించాలనే భావం గరిష్ఠంగా ఉండేది. అలా ఆ శాతవాహన ప్రభువుల కాలంలోనే ఈ ఆంధ్రమహావిష్ణువు ఆలయం నిర్మించినట్లు చారిత్రికులు చెబుతారు. సాహితీ కళావైభవం యెక్కడ ఉంటే అక్కడకు వెళ్ళేవాడు శ్రీకృష్ణసార్వభౌముడు. అలా ఆయన పర్యటనలో శ్రీకాకుళ ఆంధ్రమహావిష్ణువు ఆలయం సందర్శించినపుడు– ఆయనకు హంపీలోని విరూపాక్షుణ్ణి సందర్శించినంతటి సంతోషం కలిగిందట. కలుగడమే గాకుండా నేనే అక్కడి విరుపా ఇక్కడి ఆంధ్రమహావిష్ణువు నన్నట్టుగా ఓ కల వచ్చిందంటారు. శ్రీకృష్ణదేవరాయులు వైష్ణవాభిమానం ఉన్నప్పటికినీ శివకేశవ అబేదం లేనివాడు ఎన్నో శివవైష్ణవాలయములను సందర్శించినవాడు, మాన్యములిచ్చి ఆలయ ఆదాయానికి వనరుల నేర్పరచినాడు. గాకపోయిననూ శ్రీకాకుళ ఆంధ్ర మహావిష్ణువువు సమీపంలో కూచిపూడి నందు సిద్ధేంద్రయోగి, 'మువ్వ'లో గోపాల సాహిత్యం పెంపుగాంచినవంటే కృష్ణాతీర ప్రాభవమూ, ఆంధ్రమహా విష్ణువు అనుగ్రహమేనని పేర్కొనాలి. కొన్ని కొన్ని ఆలయాల విగ్రహాల్నుంచి కొన్ని కొన్ని విభవాలు వైబ్రేషన్సుయనీ చెప్పవచ్చు. ప్రాదుర్భవిస్తూంటాయ్. అలాటి ప్రాభవ ఆలయమే 'ఆంధ్ర విష్ణువు' ఆలయం! కూచిపూడి సందర్శించిన నిజాము పాదుషా ఈ ఆలయమునూ సందర్శించాడు. నిజం చెప్పాలంటే 'తానీషా' తెలుగుల కళావైభవానికి ముగ్ధుడయ్యాడంటే ఆయన కొలువును ఓ కోయిల (ఆలయగోపురంలా) మలచిన ఖ్యాతి అక్కన్న, మాదన్నలకు దక్కుతుంది? వారు ఉభయమతాలను ఉభయకర్తల్లా ఆదరణను ఆచరణలో చూపిన రాజధర్మపరులు, గోల్కొండ నవాబులలో పెక్కుమంది కళలను పోషించారు. భవననిర్మాణ శైలిలో అరబిక్ సాంప్రదాయ విశేషములున్నా వారి వివేకజ్ఞత, విచక్షణ ద్యోతకమవుతుంది. వారుగాని, మొగలాయిలు కాని శిల్పనిర్మాణ వైభవానికి మూలమూర్తులే! ఎక్కడో ఐదు, పదుగురు ఏ మతంలోనైనా దుష్టులుండడం సహజం. శ్రీకాకుళం ఆంధ్రమహావిష్ణువు ఆలయాన్ని పురాణాల్లో కూడా విస్తరించి చెప్పారంటే– ఆంధ్రభాషా వైశిష్ట్యానికి, ఆలయాభ్యున్నతికి ఆలయమూర్తుల్లోని విభవం (వైబ్రేషన్సు)కు శాతవాహనరాజుల చిత్తశుద్ధే కారణం. వాళ్లు శకపురుషులు, శతాబ్దములు, సహస్రాధిక వర్షములు గడిచినా, వారి పేరును తలుచుకుని బ్రతుకుతున్నారు గానీ, శాతవాహనశతకంగా చెప్పుకోకపోవడం తెలుగువారికో శాపం. శాతవాహనులు, కాకతీయులు, చాళుక్యులు మనకెంతో ఆలయ కవితా వైభ సంపదనొసగారు. సంఖ్యాపరంగా పదికోట్లు, పదునైదు కోట్లున్న తెలుగుజాతి చీలికలవుతున్నాదంటే ఆంధ్రుల మహావిష్ణువునూ, ఆ మహావిష్ణు అనుగ్రహమున 'ఆముక్త మాల్యద' రచనసాగినదన్న సత్యాన్ని మరిచిపోతున్నాం. అందుకే మనం భారత రిపబ్లిక్ దేశ విభజనకు కారకులయ్యాం! మన పెద్దలు కోరి ఏర్పరచిన భాషా రాష్ట్రాన్ని విభజించుకున్నాం. ముందు ముందు ఎన్ని విభజనలు జరుగుతాయో! ఎందుకైనా మంచిది ఒకసారి శ్రీకాకుళ ఆంధ్రమహావిష్ణువు ఆలయ సందర్శనం చేయకపోయినా సంస్మరించుకోండి. ధన్యత చెందండి.